


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 239, పేజీలు - 09

బుధవారం, డిసెంబర్ 06, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కొడంగల్ కుర్రోడు..
## కుంభస్థలాన్ని కొట్టాడు





- తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి
- డిసెంబర్ 7న ప్రమాణం
- ధన్యవాదాలు చెప్తూ ట్వీట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్త సీఎం అభ్యర్థి ప్రకటనపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త సీఎంగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. టీపీసీసీగా ఉన్న రేవంత్ రెడ్డిని సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్టు అధిష్ఠాన నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో మీడియా ముందు ప్రకటించారు. దీంతో సోమవారం నుంచి నెలకొన్న ఉత్కంఠకు కాంగ్రెస్ అధిష్ఠానం తెరదించింది. రేవంత్ రెడ్డిని తెలంగాణ సీఎంగా ప్రకటించిన అధిష్ఠానం డిసెంబరు 7న ఆయన ప్రమాణం స్వీకారం చేస్తారని తెలిపింది. అయితే రేవంత్ రెడ్డితో పాటు మరికొందరు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థి ప్రకటన వెలువడే కంటే కొద్ది సమయం ముందే రేవంత్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు రావటంతో హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. ఆయన మార్గ మధ్యలో ఉన్న సమయంలోనే హస్తినలో కేసీ వేణుగోపాల్ ఈ ప్రకటన చేశారు. ఇక నేడు తెలంగాణకు వచ్చి తన ఎంపీ పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయనున్నారు.తనను తెలంగాణ సీఎంగా ప్రకటించిన తర్వాత రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తనను సీఎల్పీ నాయకుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు చెప్తూ రేవంత్ ట్వీట్ చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, మాణికా రావు థాక్రేకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు రేవంత్ రెడ్డి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి అధిక్య ప్రదర్శించిన కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థి ఎవరన్న విషయంపై అధిష్ఠానం ఫలితాలు వెలువడిన నాటి నుంచి కసరత్తు చేస్తోంది. సోమవారం గాంధీ భవన్‌లో సీఎల్పీ మీటింగ్ జరగ్గా సీఎల్పీ నేత ఎంపిక విషయం పూర్తిగా అధిష్ఠానానికే అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానం చేసి ఏఐసీసీకి పంపించిన

6లో ▶

## దేశంలో పెరుగుతోన్న
## సైబర్ క్రైమ్స్

- బాధితుల్లో మహిళలే ఎక్కువ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ వాడకం పెరగడం దీనికి కారణమని చెబుతున్నారు. ఆన్ లైన్ బ్యాంకింగ్, మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లింపులు చేస్తున్నప్పుడు చాలా మంది సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు డేటా స్టీలింగ్ తో ఆన్ లైన్ ఆర్థిక నేరాలకు పాల్పడుతూ బాధితుల ఖాతాలను మోసగాళ్లు ఖాళీ చేస్తున్నారు. మోసపోయే వారిలో చదువుకున్న వారు కూడా ఉన్నారు.

6లో ▶

## జగన్ ప్రభుత్వం విఫలమైంది

- తుపాను సహాయంపై లోకేష్ ఘాటు వ్యాఖ్యలు

- కోస్తా జిల్లాలపై పంజా విసిరిన మిగ్జామ్ తుపాను
- కేంద్రం హెచ్చరికలను ఏపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్న లోకేశ్
- కనీసం సమీక్ష కూడా జరపలేదని ఆగ్రహం
- తుపాను బాధితులను టీడీపీ శ్రేణులు ఆదుకోవాలని పిలుపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తుపాను సాయంలో ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఫెయిలైందని మండిపడ్డారు నారా లోకేష్. తుపాను తీవ్రతపై వారం ముందునుంచీ కేంద్ర విపత్తు సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్ష చేపట్టలేదని అన్నారు లోకేష్. తుపానుపై ప్రజల్ని అప్రమత్తం చేయడంలోనూ, సహాయకచర్యలు చేపట్టడంలోనూ ప్రభుత్వం విఫలమైందని, దాని ఫలితంగా ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వరద ప్రాంతాల్లో గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు లోకేష్. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా, టీడీపీ అధికారంలో ఉన్నా, లేకున్నా మానవతాదృక్పథంలో సహాయం చేసే తెలుగుదేశం పార్టీ శ్రేణులు తుపాను సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఓ వైపు వర్షం-మరోవైపు తీవ్రమైన గాలులు ఉన్న నేపథ్యంలో అన్నిజాగ్రత్తలు తీసుకుని తుపాను బాధితులకు ఆహారం, ఇతరత్రా సాయం అందించాలని టీడీపీ కేడర్ కి సూచించారు.

### ఆపద కాలం...ఆపన్న హస్తం

ఆపదకాలంలో ప్రజలకు ఆపన్న హస్తం అందించాలని సూచించారు నారా లోకేష్. టీడీపీ ఎప్పుడూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడుతుందన్నారు. గతంలో తుపానులు వచ్చినప్పుడు టీడీపీ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టిందని, బాధితులను ఆదుకుందని, పునరావాస కార్యక్రమాలను కూడా వేగంగా చేపట్టిందన్నారు లోకేష్. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు లోకేష్. తుపానుపై ముందస్తుగానే హెచ్చరికలు ఉన్నా కూడా ప్రజల్ని అప్రమత్తం చేయలేదని, తీరా తుపానుతో గ్రామాలు నీటమునిగి ప్రజలు అవస్థలు పడుతుంటే హడావిడిగా

6లో ▶

## సర్కారులో
## "సారు"కు చోటు

- తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్- ప్రొఫెసర్ కోదండరాంకు కీలక పదవి
- మంత్రి పదవి లేదా సమానమైన పోస్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. నేడో రేపో ప్రభుత్వం కొలువుదీరనుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంలో పలువురు మేధావులు, ప్రొఫెసర్లు చేసిన కృషి ఫలించింది. ఇందులో టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కేసీఆర్ను ఓడించాల్సిందే అంటూ అన్ని జిల్లాల్లో, ప్రతి మీటింగ్లో చెబుతూ వచ్చారు. కేసీఆర్ను ఓడించాలంటే అందరూ కలిసి పోటీ చేయాలని ఆయన ప్రతిపాదించారు కూడా. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటమే కాదు కాంగ్రెస్కు పూర్తి మద్దతు కూడా ప్రకటించారు. టీజేఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌తో పనిచేయాలని సూచించారు.వీరి కృషి ఫలించి కాంగ్రెస్ మేజిక్ ఫిగర్ దాటి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ కోదండరాంకు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఆయన్ను ఎమ్మెల్సీగా చేసి మంత్రిపదవి కూడా ఇచ్చే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు

6లో ▶

## బాపట్ల భయానకం

- తీరం అల్లకల్లోలం



**బాపట్ల (ప్రశ్న న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన మిఛౌంగ్ తుఫాన్ మహోగ్రంగా మారింది. అతి పెను తుఫాన్‌గా ఆవిర్భవించింది. ఏపీ తీరం వైపు దూసుకొస్తోంది. నెల్లూరు- మచిలీపట్నం మధ్య ఈ తుఫాన్ తీరాన్ని దాటనుంది. ఆ సమయంలో 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయంటూ భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏపీ, తమిళనాడుల్ని వణికిస్తున్న మిచౌంగ్ తుపాను బాపట్ల వద్ద తీరాన్ని తాకింది. బంగాళాఖాతంలో ఉన్న తుపాను తీరాన్ని తాకినట్లు ఐఎండీ నిర్ధారించింది. అయితే ఇది పూర్తిగా తీరాన్ని దాటేందుకు దాదాపు 3 గంటల సమయం పడుతుందని దాని వేగాన్ని బట్టి అంచనా వేస్తోంది. ఈ మూడు గంటల్లో కోస్తా తీర ప్రాంతం అంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తోంది. తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు తప్పేలా లేవు. మిచౌంగ్ తుపాను తీరాన్ని తాకినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కూడా నిర్ధారించింది. మరో రెండు

6లో ▶

## చంద్రబాబుపై సీఐడీ పీటీ వారెంట్లు

- తోసిపుచ్చిన విజయవాడ ఏసీబీ కోర్టు




**విజయవాడ (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడలోని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. చంద్రబాబు జైలులో ఉండగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో విచారణ చేయాలని సీఐడీ పీటీ వారెంట్లు దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు చంద్రబాబు బెయిల్‌పై ఉన్నందున వారెంట్లు నిరర్థకమవుతాయంటూ వాటిని తోసిపుచ్చింది. చంద్రబాబుపై ఏపీ సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. స్కిల్ డెవలెప్‌మెంట్, ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,

6లో ▶

## కేసీఆర్‌ను ఆయన
## పథకాలే ముంచాయా.?

- ఆదర్శం నుంచి హ్యాట్రిక్ అడ్డుకునే దాకా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం తర్వాత దేశవ్యాప్తంగా ఈ ఫలితాలపై ఎన్నో విశ్లేషణలు జరుగుతున్నాయి. ఇందులో ఒకప్పుడు దేశానికే ఆదర్శమంటూ చెప్పుకున్న పథకాలే కేసీఆర్ కొంప ముంచాయన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాలు, కేంద్రం కూడా అమలు చేయాల్సిందేనని డిమాండ్లు చేసిన పథకాలే ఈసారి ఎన్నికల్లో ఎలా కేసీఆర్ కొంపముంచాయో చుస్తే తెలంగాణ ఎన్నికల ఫలితాలపై తాజాగా వెలువడిన లోక్ నీతి-సీఎస్డీఎస్ సర్వేలో సీఎం కేసీఆర్ ను ఆయన ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసుకున్న పథకాలే కొంపముంచాయని తేలింది. ఎందుకంటే ఈసారి బీఆర్ఎస్ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకే మెరుగులు దిద్దింది. ఉదాహరణకు ప్రభుత్వ ఆసరా పెన్షన్ పథకంలో ఇచ్చే మొత్తాన్ని 5016కు పెంచారు. అయితే అప్పటికే ఇస్తున్న వారు ఎంత మంది, వారికి పూర్తిస్థాయిలో ఇస్తున్నామా లేదా అనేది ఆలోచించలేదు.ఇలాగే రైతు బంధు, దళిత బంధు, మిగతా బంధు పథకాలన్నీ రాష్ట్రంలో ఉన్న నిజమైన లబ్ధిదారులకు సాచురేషన్ పద్ధతిలో అందుతున్నాయా లేదా అన్నది కేసీఆర్ చూసుకోలేదు. కానీ అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో మ్యానిఫెస్టో ప్రకటించగానే, దాన్ని తలదన్నేలా సంక్షేమ పథకాలను నింపేసి ప్రకటన చేశారు. అయితే అప్పటికే సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందకపోవడంతో ఈ మ్యానిఫెస్టోలో ప్రకటించినవి తమకు భవిష్యత్తులో వస్తాయని

6లో ▶

## ఏడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేను ఓడించిన రోజు కూలీ

- ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి బీజేపీకి దక్కిన అధికారం
- కాంగ్రెస్‌దే విజయమన్న మెజార్టీ ఎగ్జిట్ పోల్స్
- మంత్రిపై విజయం సాధించిన దినసరి కూలీ



**రాయపూర్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ఐదేళ్ల తర్వాత తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. అక్కడ తప్పక విజయం సాధిస్తామని ఆత్మవిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కు అధికారం దక్కుతుందని అంచనా

6లో ▶

## మిచౌంగ్ తుపానుపై సీఎస్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మిచౌంగ్ తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లాల కలెక్టర్లతో వీడియో

6లో ▶

## 5నుండి18సంవత్సరాల బడి

# ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**బేతంచెర్ల** 5నుండి18సంవత్సరాల బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనె ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఎంపీడీవో వెంగన్న మాట్లాడారు మంగళవారం పట్టణంలోని అమ్మవారిశాల నందు బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని వాలంటీర్లకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు పంచాయతీ సెక్రెటరీ లకు ఎంఈఓ సోమశేఖర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బడి ఈడు పిల్లలు 100% బడిలో ఉండేలాగా చూడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సీఆర్పీలు నాగ శేషు ప్రభాకర్ రంగస్వామి నాగమద్దయ్య మధు శేఖర్ ఆచారి వాలంటీర్లు పంచాయతి సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో అత్యున్నత ప్రమాణాలతో అన్నప్రసాదాలు

**తిరుమల :** తిరుమలకు ప్రతి రోజు ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు టీటీడీ అత్యున్నత ప్రమాణాలతో అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.తిరుమలలో మంగళవారం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టీటీడీ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. ఇటీవల తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేసినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. దాదాపు 700 మంది ఉన్నహాల్‌లో కేవలం 15 మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చ కోట్టేవిధంగా మాట్లాడటం పలు అనుమానాలు కలిగిస్తోందన్నారు. ఇప్పటి వరకు టీటీడీపై చిన్న ఫిర్యాదు కూడా లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాదారణంగా ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కో విధంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరు సంయమనంతో ఉండాలన్నారు. అన్నప్రసాదంలో ఏదైన పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుంటామని ఛైర్మన్ వివరించారు.

# హైకోర్టులో ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురు

**– ఫీజు నియంత్రణ ప్రక్రియను తోసిపుచ్చిన ధర్మాసనం**




**అమరావతి :** ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజు నియంత్రణ మండలి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేసిన ప్రక్రియను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలల ఖర్చులలో భాగంగా కమిషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమిషన్ చట్ట ప్రకారంగా తిరిగి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, రెగ్యులేటరీ కమిషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు వినిపించారు

# చిప్ ఉన్న ఏ ఇవిఎం మిషన్‌నైనా హ్యాక్ చేయవచ్చు



**భోపాల్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల విశ్వసనీయతపై కాంగ్రెస్ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ సింగ్ మరోసారి ప్రశ్నించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన రెండ్రోజుల అనంతరం ఈవీఎంల అంశాన్ని ఆయన భోపాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో లేవనెత్తారు.”చిప్ ఉన్న ఏ మిషన్‌నైనా హ్యాక్ చేయవచ్చు. 2003 నుంచి ఈవీంఎల ద్వారా ఓటింగ్‌ను నేను వ్యతిరేకిస్తున్నాను. మన భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రొఫెషనల్ హ్యాకర్ల చేతిలో పెట్టేందుకు మనం సమ్మతించాలా? ఇదొక ప్రాథమిక ప్రశ్న. అన్ని రాజకీయ పార్టీలు దీనిని పరిష్కారం కనుగొనాలి. మన భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈసీఐ, సుప్రీంకోర్టును కోరుతున్నాను” అని దిగ్విజయ సింగ్ అన్నారు.

# బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**కోరుట్ల** కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కోరుట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోటి నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు విశ్రాంతి లేకుండా కష్టపడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్లు ,ఎంపీటీసీలకు సొసైటీ చైర్మన్ లకు డైరెక్టర్లకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ క్యాడర్ లోని నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కోరుట్ల నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ ఎల్లవేళలా గుర్తిస్తుందని తోటి నారాయణ స్పష్టం చేశారు.. కోరుట్ల ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన ప్రతి ఒక్కరికి పార్టీలో సంచితస్థానం లభిస్తుందని మీ కష్టాలను ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన తెలియజేశారు.. రానున్న ఐదు సంవత్సరాలలో పార్టీని కోరుట్ల నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని అదేవిధంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు..

# కర్ని సేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్‌ను

## దుండగులు కాల్చిచంపిన దుండగులు



**జైపూర్ :** రాజస్థాన్‌లోని జైపూర్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ని సేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగామోడీ ను దుండగులు కాల్చిచంపారు. దుండగులు ఆయన ఇంట్లోకి చొరబడి ఆయనపై కాల్పులు జరిపినట్టు ప్రాథమిక సమాచారం. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు, సీనియర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు.విశ్వసనీయ వర్గాల కథన ప్రకారం, సుఖదేవ్ సింగ్‌ను చంపుతామంటూ గతంలో లారెన్స్ విష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన సంపత్ నెహ్రూ నుంచి పోలీసులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఘటన జరిగిన వెంటనే భారీగా పోలీసులు బలగాలను శ్యామ్‌నగర్ ప్రాంతంలో మోహరించారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. గన్‌మెన్ నరేంద్రపై కూడా దుండగులు కాల్పులు జరిపినట్టు చెబుతున్నారు. అయితే సుఖ్‌దేవ్ సింగ్‌పై అగంతకులు ఎన్ని రౌండ్లు కాల్పులు జరిపారనేది తెలియాల్సి ఉంది.రాష్ట్రీయ కర్ని సేనతో చాలాకాలంగా సుఖ్‌దేవ్ సింగ్‌కు అనుబంధం ఉంది. కొద్దికాలం క్రితం కర్నిసేనతో విభేదాలు రావడంతో ఆయన రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ని సేన పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేశారు. బాలీవుడ్ చిత్రం పద్మావత్, గ్యాంగ్‌స్టర్ ఆనంద్ పాల్ ఎన్‌కౌంటర్ కేసు తర్వాత రాజస్థాన్‌లో జరిగిన పలు ధర్నాలతో ఆయన పేరు బాగా ప్రచారంలోకి వచ్చింది. ఈ అంశాలకు సంబంధించిన పలు వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌గ్ర్భాంతిమరోవైపు, సుఖ్‌దేవ్ సింగ్ గోగామేడిని ఆగంతకులు కాల్చిచంపిన ఘటనపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌గ్ర్భాంతి వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ కమిషనర్‌ను కోరినట్టు చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, బీజేపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే రాష్ట్రాన్ని నేరాల నుంచి విముక్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సుఖ్‌దేవ్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు భగవంతుడు ఆత్మనిబ్బరం కలిగించాలని కోరుకుంటున్నట్టు ఆయన ట్వీట్ చేశారు.

## ఆపద కాలం...

# ఆపన్న హస్తం అందించండి

**– తెలుగుదేశం శ్రేణులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు**

తుఫాన్ నష్టం అపారంగా ఉందని, ఆపద సమయంలో ప్రజలకి తెలుగుదేశం శ్రేణులు అండగా నిలవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాకి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తుఫాన్ తీవ్రతపై వారం నుంచే కేంద్ర విపత్తు సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షించకపోవడం దారుణం అన్నారు. తుఫాన్ పై అప్రమత్తం చేయడంలోనూ, సహాయకచర్యలు చేపట్టడంలోనూ ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వరద ప్రాంతాల్లో గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా, టిడిపి అధికారంలో ఉన్నా, లేకున్నా మానవతాదృక్పథంలో సహాయం చేసే తెలుగుదేశం శ్రేణులు తుఫాన్ సహాయకచర్యలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓ వైపు వర్షం-మరోవైపు తీవ్రమైన గాలులు ఉన్న నేపథ్యంలో అన్నిజాగ్రత్తలు తీసుకుని వరద బాధితులకు ఆహారం, ఇతరత్రా సాయం అందించాలని టిడిపి కేడర్‌కి సూచించారు.

# జీవన్ రెడ్డికి కేబినేట్‌లో చోటు....?.

**జగిత్యాల** :కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డికి కొత్తగా తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్ లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.జగిత్యాల నుండి ఎమ్మెల్యే గా పోటీచేసి పరాజయం పొందినప్పటికి ఎమ్మెల్సీ 2025 వరకు పదవీకాలం ఉండడంతో పాటు ప్రతి అంశంలోను పట్టు కలిగి ఉండడం, రాజకీయ అనుభవం,పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ , బి ఆర్ ఎస్ ప్రభంజనం విచినా తట్టుకుని2014 లో జగిత్యాల ఎమ్మెల్యే గా ఎన్నికై ఉత్తర తెలంగాణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠతకు పాటుపడ్డారు. గతంలో కేసీఆర్ పై రెండుసార్లు కరీంనగర్ ఎంపీగా కాంగ్రెసు అధిష్టానం ధీటైన అభ్యర్థిగా జీవన్ రెడ్డిని పోటీలో ధీనిపింది.

రెండు సార్లు మంత్రిగా, ఆరు సార్లు ఎమ్మెల్యే గా, ప్రస్తుతం ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న జీవన్ రెడ్డి అవసరాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంచి పోర్టుఫోలియో కట్టబెడుతారనే ప్రచారం జరుగుతోంది.ధర్మపురి , చొప్పదండి, వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలుపొందదానికి జీవన్ రెడ్డి కృషి మారువలేనిదని కార్యకర్తలు, నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రతిపక్షాలను ఎదుర్కోవడంలో జీవన్ రెడ్డి సరైన నాయకుదన్న పేరుంది.వీటన్నిటితో పాటు ,రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో పార్టీని ,అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడే సమర్థ నాయకుడని భావించి, ఓటమి చెందినప్పటికి ఎమ్మెల్సీ కోటలో జీవన్ రెడ్డికి మంత్రి పదవిలోకి తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చజోరుగా సాగుతోంది.

# నా అడ్డు తొలగించుకోవాలనుకుంటే కిరాయి హంతకులను పెట్టి ఒకేసారే చంపేయండి

**– పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు**

**కడప :** సీఎం జగన్‌పై పులివెందుల టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. “జగన్ రెడ్డి పోలీసులను అడ్డంపెట్టుకొని నన్ను చంపాలని ప్రయత్నించారు. నన్ను అరెస్ట్ చేసిన రోజున ఓ గదిలో ముసుగులు ధరించిన కొత్త వ్యక్తులు తుపాకి గురిపెట్టి అనేక ప్రశ్నలతో బెదిరించారు. పులివెందుల్లో జగన్ రెడ్డి పైన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నాపై కుట్రపన్నారు. పోలీసుల పేరుతో ఎవరినో రంగంలోకి దింపి ఇలా చెదిరించేవారిని పులివెందుల భాషలో ఏమంటారో మీకు తెలుసు. నన్ను చంపి అడ్డు తొలగించుకోవాలనుకుంటే కిరాయి హంతకులను పెట్టి ఒకేసారె చంపేయండి. ఇలాంటి దిగ జారుడు పనులు చేస్తే పులివెందుల ప్రజలు మిమ్మల్ని వెలివేస్తారు.” అని బీటెక్ రవి హెచ్చరించారు.

# ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీలు

**పత్తికొండ** పత్తికొండ గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై మంగళవారం రైతు వేదికలో ఎంపీడీవో కవిత పీడీ అమర్నాథ్ రెడ్డి, ఏపీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు ఉపాధి హామీ పథకం 9 కోట్ల ,పంచాయతీ రాజ్ 3 కోట్ల వివిధ రకాల పనులు మొత్తం 12 కోట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాల్లో రూ. టోటల్ అమౌంట్ 73690 వేల అందులో రికవరీ అయిన అమౌంట్ 37190 ఇంకా కావాల్సిన అమౌంట్ 36500,జరిమానా ఆదేశించారు. పత్తికొండ మండలంలో హోసూర్ గ్రామం జిల్లాలో ఆ గ్రామం టాప్ లో ఉంది.పలు గ్రామాల్లో పనుల్లో అవకతవకలు జరిగినందుకు గాను జరిమానాతోపాటు రికవరీకి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో, ఏపీడీ : పద్మావతి ‘డీఆర్పిలు’ ఎస్ర్ పి: తిరుమలేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో ధాన్యం

# కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



**ఆళ్లగడ్డ** నియోజకవర్గంలో రైతాంగంపండించిన అన్ని రకాల పంటలను కొనుగోలు చెసెందుకు ప్రభుత్వం ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తద్వారా మధ్య దళారుల దోపిడీ నుండి రైతాంగాన్ని రక్షించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి .రామచంద్రుడు, జిల్లా నాయకుడు గుర్రంశంకర్, నరసింహుడు గార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో వరి ధాన్యం, మొక్కజొన్న, మినుములు పండించినటువంటి రైతాంగం వాటిని కల్లాల్లో ఆరబెట్టుకునేటప్పుడు మరియు అమ్ముకునేటప్పుడు తీవ్రమైన కష్టాలను ఎదురుకుంటున్నారని, నష్టపోతున్నారన్నారు. ఎందుకు ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమే అన్నారు. రైతుల పేరు చెప్పి అధికారంలోకివచ్చిన ప్రభుత్వాలు మధ్య దళారులతో కుమ్మక్కై రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు కొనుగోలు చేయడానికి ముందుకు రారని, రైస్ మిల్లర్ల మధ్య దళారుల చేతికి పంటలు వెళ్లినప్పుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మధ్య దళారుల లాభాలు పెంచుతున్నారని, ఆరుగాలం కష్టం చేసిన అన్నదాతల ఆత్మహత్యలకు కారణమవుతున్న మధ్య దళారుల దోపిడిని అరికట్టడం లేదని, స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. కనీసం రైతాంగం పండించుకున్న పంటలను ఆరబెట్టుకోవడం కోసం సరైన కల్లాల వసతి కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. వర్షాల వారి నుండి పంటలు తడవకుండా రక్షించుకోవడం కోసం గతంలో ఇచ్చే టర్పా లిన్ పట్టాలను కూడా ప్రస్తుత ప్రభుత్వాలు ఇవ్వడం లేదన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే గారు మరియు మార్కెట్ చైర్మన్ గారు వెంటనే జోక్యం చేసుకొని ప్రస్తుతం తుఫాను ప్రభావం వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకై వెంటనే ఆళ్లగడ్డ మార్కెట్ యార్డులో అన్ని రకాల పంటల కొనుగోలును ప్రారంభించాలని, రోడ్ల వెంట ఆరబోసుకున్నటువంటి ధాన్యం కలిసిపోకుండా ఉండేందుకై వెంటనే ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోళ్లు ప్రారంభం జరపాలని, తార్పల్లిన్ పట్టాలను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ నెల 15 16 17 తేదీల్లో కర్నూలు నందు అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమావేశాలు జరుగుతున్నందువల్ల డిసెంబర్ 15వ తేదీన కర్నూల్ నందు బహిరంగ సభ, ప్రదర్శన జరుపుతున్నామని ఈ సభలో జిల్లాలోని రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# దొడ్డిదారిన జగన్ రాజధానిని విశాఖకు తరలింపు

- ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా
- అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది
- తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు



**విశాఖపట్నం :** వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఎక్స్ వేదికగా తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కేంద్రం మరోసారి స్పష్టంగా చెప్పింది. ఇప్పటికైనా మీ కళ్లు తెరవండి జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గుర్తుకొచ్చిందా జగన్మోహన్‌రెడ్డి...? మీ రాజధాని మాకొద్దు మహాప్రభో.. మా విశాఖలో మునుపటి ప్రశాంతతను మిగల్చాలని విశాఖ వాసులు వాపోతున్నారు. గౌరవ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం కార్యాలయాల మార్పు కుదరదని చెప్పిన తీర్పు ను గౌరవించకుండా.. ఉత్తరాంధ్ర అభివృద్ధి పర్యవేక్షణను కారణంగా చూపుతూ క్యాంపు కార్యాలయాల పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించవలసిన అవసరం ఏమి వచ్చింది. చట్ట పరంగా సాధ్యం కాదని తేలడంతో దొడ్డిదారి మార్గాలను జగన్ ఎంచుకున్నారు.విశాఖ ప్రజలు చాలా తెలివైన వారు.. మీ మాటలను నమ్మే పరిస్థితిలో లేరు.. మీరు చేస్తున్న మోసాన్ని విశాఖ వాసులు పసిగట్టేశారు. 2024 లో మీ ప్రభుత్వ పతనం ఇదే విశాఖ నుంచే ప్రారంభం అవుతుందని జగన్ మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలి” అని గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏడు గంగమ్మల జాతర ఏర్పాట్లలో తలమునకలు



ఈనెల 5, 6 తేదీల్లో ఏడు గంగమ్మల జాతరకు నిర్వాహకులు విస్తృత స్థాయిలో ఏర్పాటు చేపట్టారు మంగళవారం ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తుంది అయితే ఏడు గంగమ్మల కమిటీల నిర్వాహకులు చలిని సైతం లెక్క చేయక ఏర్పాట్లు చేపట్టారు ఈ నేపథ్యంలో ఇప్పటికే జయ రామారావు వీధి, కొత్తపేట, గాంధీ వీధి, గంగమ్మల వద్ద పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు కుండ పోత వర్షం లోనే నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు ఇక పట్టణ నడిబొడ్డులోని భేరివారి మండపం ,తేరి వీధి, సన్నిధి వీధి, గంగమ్మల స్థావరాల వద్ద భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి మండపాల వద్ద భారీ ఎత్తున విద్యుత్ ఏర్పాట్లు చేపట్టారు

# జి.వి.మాల్ లక్కీ డిప్ విజేతలకు బహుమతులు

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన జి.వి.మాల్ సంస్థ తాడేపల్లిగూడెం నుండి వెళ్ళే బస్సు రూట్లలో ప్రయాణికులకు లక్కీ డిప్ ను ప్రవేశపెట్టింది అందులో బాగంగా యాజమాన్యం తాడేపల్లిగూడెం నుండి భీమవరం గణపవరం ఆచంట జంగారెడ్డి గూడెం రూట్లలో ప్రయాణించే వారికి ఈ అవకాశం కల్పించింది.

ప్రతి 15 రోజులకొకసారి ఈ లక్కీ డిప్ ను తీసి విజేతలకు బహుమతులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టింది. మొదటి విడుతగా నవంబరు 30 వ తేదీ తో గడువు ముగియడంతో డిసెంబర్ 3 వ తేదీన డిపో మేనేజర్ యెలూ రి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన డిపోలో ప్రయాణికుల సమక్షంలో డ్రా తీయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జి.వి.మాల్ మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు బస్సు ప్రయాణ సురక్షితమని బస్సులో ఆయా రూలలో ప్రయాణించు వారు విధిగా దిగే ముందు తమ టిక్కెట్లు వెనుక పేరు ఊరు ఫోన్ నెంబరు వేసి లక్కీ డిప్ బాక్సులో వేసి విజేతలుగా బహుమతులు గెలుచకోవాలని జి.వి.మాల్ మేనేజర్ రమేష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

# రేవంత్‌ను సీఎం చేయాలని అందోళన

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సీఎం కావాలంటూ హోటల్ ఎల్లా లోకి పలువురు కార్యకర్తలు దూసుకోచ్చారు. రేవంత్ కు అనుకూలంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఎల్లా లోకి దూసుకెళ్ళందుకు ప్రయత్నించిన యువకులను పోలీసులు అడ్డుకున్నారు. ఒకయువకుడు పెట్రోల్ పోసుకునేందుకు ప్రయత్నించాడు. పెట్రోల్ డబ్బా కింద పడేసి ఆత్మహత్యయత్నం చేసిన యువకుడిని పోలీసులు తరలించారు.

# లారీ ఢికొని ఇద్దరు మృతి

**మేడ్చల్** రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు బలయ్యారు.. చీర్యాల గ్రామ పరిధిలో లారీ, ర్ ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న కోటయ్య (37), త్రినాథ్ (48) లు ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులు చిర్యాల గ్రామానికి చెందిన వారు గా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి , పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## తెరాసను ఓడించిన ప్రజలకు అభినందనలు

**హైదరాబాద్ :** తెలంగాణ ఎన్నికల్లో నియంతృత్వ, అహంకార, కుటుంబ బీఆర్ఎస్ ను ముక్తకంఠంతో ఓడించారు. తెలంగాణ లో ప్రజాస్వామ్యం ఊపిరి పోసుకున్నదని ఎమ్మార్పీఎస్అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. తెరాస ను ఓడించిన ప్రజలకు అభినందనలు. ఎన్నికలలో మాదిగ లు వర్గీకరణ, కేసీఆర్ పాలనలో అణిచివేత, సామాజిక న్యాయం ను బతికించడం కోసం మాదిగలు ఓటు ను వినియోగించుకున్నారు.బీఆరెస్ ను ఓడించే ప్రయత్నం లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజాస్వామ్యన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షించాలని కోరుతున్నామని అయన అన్నారు.బీఆర్ఎస్ కి కాంగ్రెస్ మధ్య 2% ఓట్లు మాత్రమే.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ కు కట్టుబడి పాలన చేయాలి. కేసీఆర్ తొమ్మిది సంవత్సరాలుగా ఒక మాదిగ కు కూడా అవకాశం ఇవ్వలేదు, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని అందుకే బీఆర్ఎస్ కి ఓటు వేయొద్దని ప్రతి సభలో చెప్పుకుంటూ వచ్చాము. జాతీయ పార్టీ బీజేపీ వైపు మద్దతు ఇవ్వడానికి మా మాదిగల భవిష్యత్ దృష్టా నిర్ణయం తీసుకున్నాం. యూపీయే ప్రభుత్వం వర్గీకరణ విషయం లో మోసం చేసింది... ప్రతి పక్షము లో ఉంది కూడా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలేదు... సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ మాదిగలకు సీట్లు తగ్గించి ఇచ్చింది. కాంగ్రెస్ మాల లను అక్కున చేర్చుకుంటాది.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం మమ్ములను అక్కున చేర్చుకుంది. మోడీ ప్రభుత్వం ద్వారానే వర్గీకరణ జరుగుతాది అనే నమ్మకం మాకు ఉన్నది... అందుకే బీజేపీ కి మద్దతు ఇచ్చామని అన్నారు. బీజేపీ అభ్యర్థులకు స్టేట్మెంట్ కె పరిమితం కాకుండా జెండాలు పట్టుకొని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ బ మధ్య లోపాయికర ఒప్పందం ఉంది అని ప్రజలు విశ్వసించారు. బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుండి తొలగించడం, లిక్కర్ కేసు లో కవిత ను అరెస్ట్ చేయకపోవడం అనే అంశాల వల్ల లోపాయికార ఒప్పందం అని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లిందని అయన అన్నారు.

# నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**రాజోలు** మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేసారు.మామిడి కుదురు గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కలసి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. వరి చేలను కోసి ధాన్యాన్ని రాసులు గా చేసుకున్నాక సమయానికి ప్రభుత్వం మిల్లులకు తలలించకుండా జాప్యం చెయ్యడం వల్ల ధాన్యం రాశులు తడిచి పోయి తీవ్రంగా నష్టం వాటిల్లిందని, కోతకు రెడీగా ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించగా, చేలు మొత్తం పడిపోయాయని, చేలు కోసి మోపులుగా కట్టుకుని మాసుళ్ళ కు రెడీ గా ఉన్నా మోపులు సైతం చెలల్లోనే తడిచిపోయాయని గొల్లపల్లి వాటిని సందర్శించి రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారని, ఈ అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గొల్లపల్లి డిమాండ్ చేశారు. ఎకరాకు సుమారు 30వేల రూపాయలు పెట్టుబడులు అయ్యాయి అని పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుఫాను వల్ల మొత్తం నాశనం అయిపోయాయని రైతులు వాపోయారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని గొల్లపల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులు అనేక సార్లు నష్టపోయినప్పటికి ఒక్క సారి కూడా రైతులను ఆదుకోలేదని గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమం లో ఈలి శ్రీనివాస్, కంచి విశ్వనాదం, ఇంటి గణపతి, ఇంటి మహేంద్ర, రుద్ర శ్రీనివాస్, కోలా సురేష్, పెచ్చెట్టి భాస్కరరావు, గాలి బేగ్, అప్పారి వెంకటేశ్వరావు, సాపే కాశీ, నైనాల శ్రీరామ్, కాత్రేనిపాడు నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## మిగ్‌జాం తుఫాను ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్



**హైదరాబాద్ :** మిగ్‌జాం తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఈ జిల్లాల్లో అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ఇక మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్లగొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, మేడ్చల్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచించింది. ఎత్తయిన ప్రదేశాలు, చెట్ల కింద ఉండొద్దని హెచ్చరించింది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను అప్రమత్తం చేసింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి, ములుగు, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నేడు, రేపు భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# తుఫాన్ నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఏలూరు** ఏలూరు జిల్లా పెదపాడు మండలం సీతారా మపురంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పర్యటించారు. తుఫాన్ కారణంగా నేలమెట్టమైన పంటలను , తడిచిన ధాన్యాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలుతీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఆర్డీవో ఎస్ కే ఖాజావలి, జిల్లా అధికారులు సచివాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ధన్యవాదాలు

**కమాన్ పూర్ :** మంథని ఎమ్మెల్యేగా దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపులో ప్రధాన పాత్ర వహించిన సింగరేణి కార్మికులకు ఐఎన్టీయూసీ నాయకులు ఉయ్యాల కుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సాధారణంగా ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ ఆర్జిటు ఓసిపి టు సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు ఓసి పెట్టు బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సీట్లు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి హోదాలో మంథని నియోజకవర్గంలో అడుగు పెట్టాలని కోరారు. శ్రీధర్ బాబు తోనే మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి రాజేందర్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రత్నం రాయసం పులి శ్రీనివాస్ అక్కపాక వెంకటి అడ్డూరి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర రూపం దాల్చిన మిచాంగ్

**విశాఖపట్నం** మిచాంగ్ తుపాను తీవ్ర తుపానుగా మా రిందని,ఉత్తర దిశగా కదులుతూ బాపట్ల వద్ద తీరం దాటుతుందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సునంద తెలిపారు.తీరం దాటే సమయంలో భారీ అలలు తీరం వెంబడి ఉంటాయని,తీరం దాటినా అనంతరం తుఫాన్ గాను,వాయుగుండం గా మారి క్రమంగా బలహీనపడుతుందని చెప్పారు.ఇప్పటికే తుఫాన్ ప్రభావంతో నెల్లూరు,ప్రకాశం,గుంటూరు జిల్లా లో80- 90కిలోమీటర్లు వేగం ఈదురుగాలులు ఉంటా యని, రాగల 24 గంటల్లో రాష్ట్రంలో చాలా చోట్ల విస్తా రంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. మత్స్యకా రులు రాగల 48 గంటల వరకు వేటకు వెళ్లకూడదని, బాపట్ల,నిజాంపట్నం మచిలిపట్నం లలో 10వ నెంబర్, కాకినాడ 9వ నెంబర్ విశాఖ ,కళింగ పట్నం 3 ప్రమాద సూచిక జారీ చేశామని తెలిపారు.

## తుఫాన్ దాటికి ధ్వంసం అయిన పంటలు

**కడప** ఉమ్మడి కడప మండలం లోని పలు గ్రామాలలో వివిధ రకాల పంటలు సాగుచేసిన రైతులు తుఫాన్ దాటికి తీవ్రంగా నష్టపోయారు. కోసిన వరి పంట ధాన్యం కుప్పలు పొలాల్లోనే ఉండిపోయాయి. ధాన్యం రంగు మారతాయోనన్న భయం రైతులు ఉన్నది. మరికొన్నిచోట్ల వరి పంట పూర్తిగా నేలకొరిగి వర్షపు నీటిలో మునిగిపోవడంతో ఎక్కడ మొలకలు వస్తాయో నన్న ఆందోళన నెలకొంది. దీంతో రైతుల దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని రోజులుగా ముసురుగా ఉండటం మొన్నటి నుండి ఏకతాటిగా వర్షం పడుతుండడంతో సాగుచేసిన టమోటా మిరప రైతుల పరిస్థితి అగమగోచరంగా తయారైంది. ఉమ్మడి జిల్లాలోని రాజంపేట రైల్వే కోడూరు రాయచోటి తదితర ప్రాంతాల లోని ఉద్యానవన హోటల్ భారీగా దెబ్బతిన్నాయి పులివెందుల నియోజకవర్గంలో పలు మండలాల్లో అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు . తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కనేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**పిఠాపురం** జిల్లా వ్యాప్తంగా మిచాంగ్ తుఫాను తీవ్ర ఉద్రిక్తత నెలకొల్పుతుంది. ఈ మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సముద్రం అల్లకొల్లులంగా పెద్ద పెద్ద కేరటాలతో సముద్రం విరుచుకుపడుతుంది. ఈ తీవ్రత వల్ల సముద్ర తీర ప్రాంతానికి అనుకుని ఉన్న రోడ్లు కోతకు గురయ్యాయి, అటుగా ప్రయాణించే ప్రయాణికులను రానివ్వకుండా రోడ్లను పోలీస్ అధికారులు మూసి వేసారు. ఈ తుఫాను ప్రభావంతో పిఠాపురం నియోజకవర్గ సముద్ర పరిసర ప్రాంత ప్రజలను జిల్లా అధికార యంత్రాంగం పునరావాస కేంద్రాలకు ముందు చర్యలుగా తరలించారు. పునరవాస కేంద్రలను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పరిశీలించారు. వారికి భోజన, మెడికల్ అన్ని రకాల సదుపాయాలను వారికి సమకూర్చమని వెల్లడించారు.
అదేవిధంగా పోలీసు యంత్రాంగం, రెవిన్యూ అధికారరులు కూడా ముందుగా అప్రమత్తమయ్యి ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందుగా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరినీ కూడా పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

# అతలాకుతలమైన దివిసీమ..

**- జలమయమైన రహదారులు..**

**- నదులు తలపిస్తున్న వరిపంట పొలాలు..**

**- కన్నీరు మున్నీరుగా రైతాంగం..**

**అవనిగడ్డ** మిచాంగ్ తుఫాన్ ప్రభావానికి దివిసీమ ప్రాంతం, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లోని రహదారులు జలమయమయ్యాయి.. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఈదురు గాలులకు వరి సాగుభూములు నేలకు ఒరిగి జలమయమయ్యాయి.చేతికొచ్చిన పంట దక్కకపోవటంతో పంట పొలాలను చూసి రైతాంగం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రభావంతో రైతాంగం కుదేలయ్యారు.తుపాను ప్రభావం తో పూర్తిగా నీటి ముంపునకు గురింయిన పంట పొలాలు ను అధికారులు పరిశీలించి ఎకరాకు40వేల రూపాయలు నష్టం పరిహారం చెల్లించాలి ,క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి రైతులు కోరుతున్నారు..

## బాపట్ల సమీపంలో తీరాన్నితాకిన మిగ్‌జాం తుఫాన్

**- నెల్లూరు, బాపట్ల, ప్రకాశం సహా 11 జిల్లాల్లో భారీ వర్షాలు**



**బాపట్ల :** ఏపీ, తమిళనాడు రాష్ట్రాలను అల్లకల్లోలం చేస్తున్న మిగ్‌జాం తుఫాన్ తీరాన్ని తాకింది. బాపట్ల సమీపంలో ఇది తీరాన్ని తాకింది. మధ్యాహ్నం 12 గంటల్లోపు తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, మచిలీపట్నం మధ్యలో తుఫాను తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది.ఏపీ, తమిళనాడు రాష్ట్రాలను అల్లకల్లోలం చేస్తున్న మిగ్‌జాం తుఫాన్ తీరాన్ని తాకింది. బాపట్ల సమీపంలో ఇది తీరాన్ని తాకింది. మధ్యాహ్నం 12 గంటల్లోపు తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, మచిలీపట్నం మధ్యలో తుఫాను తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ కారణంగా నెల్లూరు, బాపట్ల, ప్రకాశం సహా 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.కోస్తాంధ్ర తీరానికి అత్యంత దగ్గరగా మిగ్‌జాం తుఫాన్ కదులుతోందని అంతకుముందు ఐఎండీ పేర్కొంది. తీవ్ర తుఫాన్‌లో కొంత భాగం సముద్రంలో.. మరికొంత భాగం భూమిపై ఉన్నట్లు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. తుఫాన్ కేంద్రకంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు వెల్లడించింది.

# అధ్యక్ష పదవి నుంచి వైదొలగండి

**- కమల్‌నాథ్ ను కోరిన పార్టీ అధిష్ఠానం ?**

**భోపాల్ :** తప్పక గెలుస్తామనుకున్న మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. సీఎం శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అధికార మార్పు తప్పదని ఆ పార్టీ తొలి నుంచి చెబుతూ వచ్చింది. తిరుగులేని మెజార్టీతో తాము ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోనున్నామని స్పష్టం చేసింది. ఎన్నికలు ముగిశాయి.. ఫలితాలు వచ్చాయి. తీరా చూస్తే బీజేపీకి వచ్చిన సీట్లలో సగం కూడా హస్తం పార్టీకి రాకపోవడంతో ఆశలు అడియాశలయ్యాయి. దీంతో ఈసారి మనదే అధికారమని, బీజేపీ సర్కార్‌పై జనాల్లో తీవ్ర అసంతృప్తి ఉందని నమ్మిస్తూ వస్తున్న మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఆయన వల్లే పార్టీకి కోలుకోలేనివిధంగా దెబ్బ తగిలిందని నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని పార్టీ అధిష్ఠానం ఆయనను కోరినట్లు వార్తలు వస్తున్నాయి.సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌పై ప్రజా వ్యతిరేకతకుతోడు తమ ప్రభుత్వాన్ని కూలదోశారనే సానుభూతి తోడవుతుందనే నమ్మకంతో ప్రచారం కూడా సరిగా నిర్వహించలేదని పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ నిర్వహించినన్ని సభలు కూడా ఏర్పాటు చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలుపుకుపోకుండా కమల్‌నాథ్ ఏకపక్షంగా వ్యవహరించారని, దీంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చూడటంలో విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. బీజేపీ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపలేకపోయారని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కూడా చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమి చవిచూడాల్సి వచ్చిందని చెబుతున్నారు.ఇక గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో పార్టీ పగ్గాలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్ వద్దే ఉన్నాయని.. వారిద్దరు 70 ఏండ్ల వయస్సు దాటిపోయారని, ఇప్పటికైనా వారిని నాయకత్వ బాధ్యతల నుంచి తొలగించాలని పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో వలే యువ నాయకుడిని పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని అప్పుడే పార్టీకి పూర్వవైభవం వస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం కమల్‌నాథ్‌ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోవాలని కోరినట్లు ప్రచారం జరుగుతున్నది. ఈనేపథ్యంలో పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను కమల్‌నాథ్ కలువనున్నారని తెలుస్తున్నది. ఇండియా కూటమి సమావేశం సందర్భంగా ఖర్గేతో ఆయన సమావేశమవుతారని వార్తలు వస్తున్నాయి.ఈ నెల 3న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలోని 230 స్థానాల్లో పోటీచేసిన కాంగ్రెస్ 66 చోట్ల మాత్రమే గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో అధికారం వస్తుందని అనుకున్నచోట మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది.

# చెన్నైని ముంచెత్తిన మిగ్‌జాం తీవ్రతుఫాను: 8 మంది మృతి

**- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో నీటమునిగిన చెన్నపట్నం**



**చెన్నై :** మిగ్‌జాం తీవ్రతుఫాను తమిళనాడు రాజధాని చెన్నైని ముంచెత్తింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో చెన్నపట్నం నీటమునిగింది. భారీ వర్షాల ధాటికి వరదలు పోటెత్తడంతో చాలా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరుచేరింది. లోతట్టు ప్రాంతాల్లో ఛాతీ వరకు నీళ్లు ప్రవహిస్తున్నాయి. చెంబరంబాక్కమ్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల చాలా ప్రాంతాలు నదులు, సరస్సులను తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇండ్లపైకి చేరారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో నెర్కుంద్రమ్ ప్రాంతంలోని బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తున్నది. కాగా, మిగ్‌జాం తుఫాను వల్ల చెన్నైలో ఇప్పటివరకు మరణించినవారి సంఖ్య ఎనిమిదికి పెరిగిందని పోలీసులు తెలిపారు.తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. చెన్నై, తిరువల్లూరు, చెంగల్పట్టూ, కాంచీపురం, రాణిపేట్, వెళ్లూరు, తిరుపత్తూరు, తిరువన్నమళై, విళ్లుపురం, కన్యాకుమారి జిల్లాల్లో వర్షం కురుస్తుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.

**విద్యాసంస్థలకు సెలవు** 2015నాటి తుఫాన్ విపత్తును గుర్తుకుతెస్తూ చెన్నైలో మిజ్‌జాం బీభత్సం సృష్టించింది. రోడ్లపై పెద్దయెత్తున వరద నీరు చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. అనేక ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని విద్యాసంస్థలు,ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలకు, బ్యాంకులకు మంగళవారం సెలవు ప్రకటించారు.

## జనవరి 6, 7 తేదీల్లో టీఎస్‌పీఎస్సీ పరీక్ష




**హైదరాబాద్ :** జనవరి 6, 7 తేదీల్లో పరీక్షను నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది.ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ, వసతులు, నిబంధనలు తదితర అంశాలపై 33 జిల్లా కలెక్టర్లకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ పలు సూచనలు చేశా రు. ఇంతకుముందు గుర్తించిన పరీక్ష కేంద్రాల్లోనే పరీక్షలు జరుగుతాయని, అందులో మార్పులు, చేర్పులుంటే తమకు తెలియజేయాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, అక్కడే కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ తెరిచి పంపిణీ చేయాలని, ఓఎంఆర్ షీట్లు లెక్కించడం, ప్యాక్ చేయడం, సీల్ వేయడం వంటివన్నీ జరగాలని వివరించారు. పరీక్ష కేంద్రాలను ఈ నెల 7లోగా ఫైనల్ చేసి, టీఎస్‌పీఎస్సీకి నివేదించాలని ఆదేశించారు. గ్రూప్-2 పరీక్షను ఈ ఏడాది ఆగస్టు 29, 30న నిర్వహించాల్సి ఉన్నది. అభ్యర్థుల కోరిక మేర కు పరీక్షను కమిషన్ వాయిదా వేసి, నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోసారి వాయిదా పడిన్ విషయం తెలిసిందే

## శశికళకు మద్రాసు హైకోర్టులో చుక్కెదురు

**చెన్నై :** తమిళనాడు దివంతగ సీఎం జయలలిత స్నేహితురాలు వీకే శశికళ కు మద్రాసు హైకోర్టులో చుక్కెదురైంది. అన్నాడీఎంకే పార్టీకి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తనను కొనసాగించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. జస్టిస్ ఆర్ సుబ్రమణియన్, ఎన్. సెంథిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసులో తీర్పును ఇచ్చింది. 2022లో శశికళ దాఖలు చేసిన మూడు అప్పీల్స్‌ను బెంచ్ తిరస్కరించింది.

మాజీ సీఎం జయలలిత మృతి తర్వాత 2016, డిసెంబర్ 29వ తేదీన అన్నాడీఎంకే పార్టీ జనరల్ సెక్రటరీగా శశికళను నియమించారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఆమెను తొలగించారు. అయితే ఆ పోస్టులో తననే ప్రకటించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు కొట్టిపారేసింది.

# నీటి పాలయిన పంట

**ఏలూరు** మిచౌనీగ్. తుఫాన్ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం , మొగల్తూరు మండలాలోని రైతాంగాన్ని కోలుకోని దెబ్బతీసింది. వేలాది ఎకరాల్లో చేతికొచ్చిన పంట నీటిపాలయ్యింది . సముద్ర తీర గ్రామాలలో వేలాది ఎకరాల్లో కొబ్బరి, సరుగుడు తోట లు నీట మునిగాయి .ఇటు ఆక్వా రైతులు కూడా భారీగా నష్టపోయారు. వాతావరణంలో మార్పు , గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీట మునగటంతో ఆ ప్రభావం చేపలు, రొయ్యల చెరువుల పై పడింది. దీంతో రైతులు చెరువుల్లో మిగిలి ఉన్న సరుకును పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇటు తుఫాన్ ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. పేరుపాలెం , పీఎం లంక వద్ద 20 మీటర్ల మేర సముద్రం ముందుకు చొచ్చుకొచ్చింది. లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న సుమారు 500 మందిని పునరావస కేంద్రాలకు తరలించారు.

## ఇండియా కూటమి సమావేశం వాయిదా

**న్యూఢిల్లీ :** ఇండియా కూటమి సమావేశం వాయిదా పడింది. ఈనెల 6వ తేదీ బుధవారం ఈ సమావేశం జరగాల్సి ఉండగా, కీలక నేతలు అందుబాటులో లేకపోవడం వల్ల సమావేశం వాయిదా పడినట్టు కూటమి వర్గాలు తెలిపాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించాలని భావించారు. అయితే సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు కీలక నేతలు ముందస్తు షెడ్యూల్ కారణంగా హాజరుకావడం లేదు. దీంతో ఇండియా బ్లాక్ సమావేశాన్ని వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు.ముందస్తు షెడ్యూల్ ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఎలయెన్స్ పార్లమెంటరీ పార్టీ నేతల సమావేశం 6వ తేదీన జరపాలని నిర్ణయించారు. దీని తర్వాత డిసెంబర్‌లోనే అందరికీ ఆమోదయోగ్యమైన తేదీలో విపక్ష పార్టీల అధ్యక్షులు, ఇండియన్ అలయెన్స్ అధినేతల సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు.

**సమాచారం లేదన్న ఎస్పీ, టీఎంసీ :** కాగా, ఇండియా కూటమి సమావేశానికి తమ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ హాజరయ్యే ఆలోచన ఏదీ లేదని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరి ప్రకటించారు. ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్ కానీ, మరో నేత కానీ వెళ్లే అవకాశం ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారా? అని అడిగినప్పుడు, ఇండియా కూటమి సమావేశం గురించి తమకు ముందస్తు సమాచారం లేదని ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం తనకు డిసెంబర్ 6న కోల్‌కతాలో ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున కూటమి సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్టు చెప్పారు. తమకు ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే కోల్‌కతా సమావేశాన్ని మార్చుకునే ఉండేవాళ్లమని తెలిపారు.

**ఆసక్తి చూపని నితీష్ :** విపక్ష పార్టీల నేతలను స్వయంగా కలుసుకుని ఇండియా బ్లాక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం డిసెంబర్ 6వ తేదీ సమావేశానికి ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బిజీగా ఉందని నితీష్ ఇటీవల విమర్శించారు.

## తీవ్ర అందోళనలో రైతులు

**ఆచంట** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా వాతావారణంలో మార్పులు సంభవించడం వలన రైతులు లబో దిబో మంటున్నారు. ఆచంట,పోడూరు, పెనుమంత్ర,పెనుగొండ మండలాల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కొన్నిచోట్ల ఈదురుగాలులు కారణంగా కోతకువచ్చిన వరిచేలు ఒరిగిపోయాయి. ఇప్పటికే అన్నిచోట్ల ముమ్మరంగా వరికోతలు సాగుతున్నాయి.. ఈ క్రమంలో వాతావరణంలో మార్పులు సంభవించడం వలన రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ధాన్యం రాశులపై తారబల్లలు కప్పి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు.రెండు రోజులగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడుస్తుందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాశుల చుట్టూరు వర్షపు నీరు చేరడంతో ధాన్యం మొలకలు వచ్చి దిక్కు తోచని స్థితిలో ఉన్నామని,తడిచిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు.ధాన్యాన్ని మిల్లులకు పంపేవరకు ఇబ్బందులు తప్పుదంటున్నారు రైతులు.ఈ అకాల వర్షాలకు ఆచంట మండలంలో 550ఎకరాలు పోడూరు మండలంలో 250 ఎకరాలు వరిచేలు నేలకొరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## నాగార్జున్‌సాగర్‌పై ఈనెల 8న కేంద్రం సమావేశం



**న్యూఢిల్లీ :** నాగార్జునసాగర్‌పై ఈ నెల 8న కేంద్రం సమావేశం జరుగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో జరుగనున్న సమావేశానికి ఫిజికల్‌గా హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశించింది. అయితే తొలుత 6న సమావేశం ఉంటుందని లేఖలో చెప్పినప్పటికీ తుఫాను కారణంగా ఈ భేటీని 8కి వాయిదా వేసినట్టు కేంద్ర జలవనరుల శాఖ సమాచారం ఇచ్చింది.

## ప్రొ. కోదండరాంను కలిసిన జగిత్యాల టిజెఎస్ నాయకులు



**జగిత్యాల** ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమాల రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను జగిత్యాల జిల్లా టిజెఎస్ నాయకులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి కలిశారు.టిజెఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరుణ్, నాయకులు గోగుల రాజు తదితరులు మంగళ వారం హైదరాబాద్ వెళ్లి ఆచార్య కోదండరాంను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ఎన్నికల ఫలితాల దృష్ట్యా కోదండరామ్ ను వారు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతుతో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై, కొన్ని చోట్ల ఓటమికి గల కారణాలపై కూలంకషంగా వారు చర్చించారు. నూతన ప్రభుత్వ ఏర్పాటు విధానం, టిజెఎస్ పక్షాన ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లాల్సిన ప్రజా సమస్యలను, అమరవీరుల త్యాగాలు, ఉద్యమ కారుల గుర్తింపు తదితర విషయాలపై చర్చించారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు, తెలంగాణ జన సమితి పాత్రపై కూడా వారు మాట్లాడారు.

# పెరవలి శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు 7న వేలం పాటలు

### - కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి

**మద్దికేర** మద్దికేర మండల పరిధిలోని గల మహా పుణ్యక్షేత్రమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు ఈనెల 7న,గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెంకాయలు,తమలపాకులు, తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు హిందూ దేవాలయ శాఖ అధికారి సమక్షంలో జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. వేలంపాటలో పాల్గొనే వారు దేవస్థానం నందు ఆలయ సిబ్బందిని సంప్రదించి అడ్వాన్స్ నగదును చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని వారు తెలియజేశారు.వేలంపాటలో పాల్గొనదలచిన పాటదారులు తమ ఒరిజినల్ ధరావత్తు డి.డి ను 7వ తేదీ ఉదయం 10:30 లోగా కార్యనిర్వహణ అధికారి కు అందజేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దస్తగిరి గౌడ్, పాలక మండలి సభ్యులు లక్ష్మారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది

# ద్వారంపూడి మూడు తరాలది అక్రమ వ్యాపారమే

### - లోకేష్ యువగళంకు బ్రహ్మరథం
### - నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు - టీడీపీ మాజీ ఎమ్మెల్యే వనమాడి

**కాకినాడ** కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తన మూడు కుటుంబాల గురించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆ మూడు తరాలది అక్రమాలు, అన్యాయాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేశారని వారి నుండి కాకినాడ ప్రజలను రక్షించడమే ధ్యేయంగా నగరంలో ఉన్న టీడీపీ శ్రేణులు పనిచేస్తున్నాయని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. ద్వారంపూడి మొదటి, రెండు, మూడో తరం వాళ్లు నల్లమందు, దొంగ నోట్లు, గంజాయి, నోట్ల మార్పిడి అక్రమ బియ్యం వంటి వ్యాపారాలు చేశారే తప్పా ఏనాడు ప్రజాహిత కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవని వనమాడి అన్నారు. ఇతరుల కుటుంబాలను విమర్శించే ముందు వారి చీకటి వ్యాపార చరిత్ర ప్రజలందరికీ తెలుసన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. తమ పార్టీ యువ నేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు భారీ ఎత్తున ప్రజలను స్పందన, ప్రభుత్వ వైఫల్యాలపై వినతులను ఇచ్చేందుకు ఆయా వర్గాలకు చెందిన ప్రజలు పోటెత్తారన్నారు. ఈ ఈ స్పందన చూసి ద్వారంపూడి లోకేష్ యువగళంపై అనవసర వ్యాఖ్యలు చేశారన్నారు. ఇంకా కొండబాబు మాట్లాడుతూ లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన యువగళం పాదయాత్రకు కాకినాడలో అశేష స్పందనతో పాటు బహిరంగ సభకు భారీ ఎత్తున కాకినాడ ప్రజలు హాజరై విజయవంతం చేశారన్నారు. దీంతో వైకాపా వారికి నిద్ర కరువడంతో లోకేష్పై అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. కాకినాడ ప్రజలను సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి అక్రమాలపై నుండి రక్షించడమే టీడీపీ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. నగరంలో ద్వారంపూడి నేతృత్వంలో భూకబ్జాలు, అరాచకాలు ఇతర అక్రమాలు బాగా పెరిగాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విధానాల వల్ల యువత ఉపాధి కోల్పోయి గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల వారి జీవితం నాశనం అవుతుందని కొండబాబు ఆందోళన వ్యక్తం చేశారు. లోకేష్ యువగళం ప్రవేశించిన రోజు నుంచి సుమారు వారం రోజులపాటు ద్వారంపూడి ఎక్కడికి వెళ్లారో ఏమైపోయారో బహిర్గతం చేయాలని లేని పక్షంలో తానే చెబుతానని కొండబాబు అన్నారు. 2019లో ద్వారంపూడి ఎన్నో అక్రమాలు చేశారని తమ టీడీపీలో ఉన్న కోవర్టు సహాయం వల్ల అతను తప్పించుకున్నారని ఈసారి అతన్ని వదిలేది లేదంటూ కొండబాబు హెచ్చరించారు. ద్వారంపూడి అక్రమాలపై తాను సిటీ పరిధిలో రెడ్ బుక్లో పేరు నమోదు చేస్తున్నానని ఈ సారి అతను తప్పించుకునేది లేదన్నారు. తమ యువ నేత లోకేష్ను నాలిక చీరేస్తానని అన్నారని 2024 ఎన్నికల్లో ద్వారంపూడిని కాకినాడ ప్రజలు చీరేయటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ద్వారంపూడి



తమ పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్లపై అసెంబ్లీలో వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారని ఇది విన్న రాష్ట్ర ప్రజలు అతనిని తోపాటు అతని కుటుంబ సభ్యులను కూడా తిట్టిన సంగతిని గుర్తించాలన్నారు. ద్వారంపూడి ఇతరులపై చేసిన వ్యాఖ్యలు వారి తల్లిదండ్రులకు సిగ్గుగా కనిపించట్లేదా లేక వారే అతనిని ప్రోత్సహిస్తున్నారా అని ప్రశ్నించారు. ద్వారంపూడి మాదిరిగా తాము వ్యక్తిగతంగా కూడా విమర్శించగలమని కానీ సంస్కారం అనేది అడ్డు వస్తుందని కొండబాబు చెప్పారు. ద్వారంపూడి తన విధానాలు మార్చుకోవాలని లేనిపక్షంలో బుద్ధి చెబుతామంటూ వనమాడి హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు, పలివెల రవి, తుమ్మల రమేష్, బంగారు సత్యనారాయణ, గుజ్జు లక్ష్మణరావు, శేఖర్ ఎస్ఎ తాజుద్దీన్, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి కారుమూరి పర్యటన

**ఏలూరు** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులను మంత్రి కారుమూరి నాగేశ్వరావు పరామర్శించి తడిసిపోయిన ధాన్యం కల్లాలను పరిశీలించారు. పశ్చిమగోదావరి జిల్లా దువ్వ ,వరిగేడు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు . మిచాంగ్ తుఫాన్ కు రైతులు ఎవ్వరు అధైర్యపడద్దని ఎలాంటి పరిస్థితిలో ఉన్న ధాన్యాన్ని అయినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామి ఇచ్చారు. వీలైనంత త్వరగా రైతులు తమ ధాన్యాన్ని అందుబాటులో ఉన్న మిల్లులకు తరలించాలని సూచించారు. ఆఫ్ లైన్ ఆన్ లైన్ రెండు విధాలుగానూ ధాన్యాన్ని తరలించే వెసులుబాటు కల్పించామన్నారు. ఏమిల్లరైనా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకొంటామన్నారుతుఫాన్ తీవ్రత తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.

# జనసేన పార్టీ క్రియాశీలక ఆత్మీయ సమావేశం



**నందికొట్కూరు :** ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన టిడిపి సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ చింతా సురేష్ బాబు గారి ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గం, నందికొట్కూరు మండలంలో సోమవారం కొణిదెల గ్రామంలో ఆత్మీయ సమావేశ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన- తెలుగుదేశం పార్టీల సమన్వయ కమిటీ బాధ్యుడు శ్రీ నల్లమల రవికుమార్ తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు రూరల్ కన్వీనర్ ఓబుల్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో నల్లమల రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ నాయకుల వల్ల రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని, పేద మధ్యతరగతి కుటుంబాలకు అన్యాయం జరిగిందని, నిరుద్యోగులను నిరాశ పరిచారని, రైతులకు తీరని అన్యాయం చేశారని తెలియజేయడం జరిగింది. కనుక 2024లో వచ్చే సాధారణ ఎన్నికల్లో ప్రజలు అర్థం చేసుకొని మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరడం జరిగింది. జనసేన తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ కలిసి ప్రజల్లోకి వెళ్లి వాస్తవాన్ని తెలియజేస్తూ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కొనియాడారు.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనను గద్దె దించాలంటే తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి కృషి చేయాలని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం చాలా సంతోషకరమని కొనియాడారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. గ్రామస్థాయిలో రాజకీయపరంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నా అని భరోసా ఇవ్వడం జరిగింది.కొణిదెల గ్రామ జనసేన పార్టీ నాయకులు శివ కుమార్ మాట్లాడుతూ 2024లో వైసిపి పార్టీని పారద్రోలడానికి అన్ని విధాలుగా జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీతో కలిసి ముందుకు వెళుతుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కొణిదెల గ్రామ స్థానికులు శివ కుమార్, షేక్షావలి, భాస్కర్, వీరభద్ర, శివ శంకర ఆచారి, ఆధ్వర్యంలో కొణిదెల గ్రామంలో ఆత్మీయ సమావేశం దిగ్విజయంగా జరిగినది.ఈ సమావేశంలో టీడీపి నాయకులు హరీష్ రెడ్డి గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు మధు, రాజు, స్వాములు, పుష్ప రాజు,జనసైనికులు రామకృష్ణ, వేణుగోపాల్, విశ్వాతేజ, భార్గవ్, సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు హాజరయ్యారు.

## మిగ్‌జాం తుఫాను ప్రభావంతో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి



**ఖమ్మం :** మిగ్‌జాం తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షానికి జేవీఆర్‌ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భద్రాచాలం, అశ్వారావుపేట, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డిపల్లి, కల్లూరు, ఆళ్లపల్లి, సత్తుపల్లి, దమ్మపేట, కూసుమంచి, కారేపల్లి మండలాలతోపాటు పాల్వంచ, తిరుమలాయపాలెంలో జోరుగా వర్షం కురుస్తున్నది. మిగ్‌జాం తుఫాను కోస్తాంధ్ర తీరానికి సమాంతరంగానే కదులుతున్నదని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులో కొంతభాగం సముద్రంలో, మరికొంతభాగం భూమిపై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. తీరానికి అత్యంత దగ్గరగా తీవ్ర తుఫాను కదులుతున్నదని, తుఫాను కేంద్రంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటలుగా గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా తీవ్ర తుఫాను కదులుతున్నదని చెప్పింది. కావలి తీరానికి 40 కిలోమీటర్లు, బాపట్లకు 80 కిలోమీటర్ల దూరంలో తీవ్రతుఫాను కేంద్రీకృతమై ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం తీరప్రాంతంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని ప్రకటించింది.

## ఎమ్మెల్సీకి అవమానం

**అదోని** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తనకి అవమానం జరుగుతుందని వాపోయారు. ప్రభుత్వ కార్యక్రమాలకు తనని పిలిచే పద్ధతి బాగాలేదని , తరచూ జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకి 10 నిమిషాల ముందు రావాలని పిలవడం వెనక ఆంతర్యం ఏమని ప్రశ్నించారు. అధికారులు చాలాకాలంగా ప్రోటోకాల్ పాటించడం లేదని అసహనం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారంలో కనీసం తన ఫోటో కూడా వేయడం లేదని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సమక్షంలోనే అధికారులపై ఎమ్మెల్సీ మధుసూదన్ మండిపడ్డారు.వివరాలలోకి వెళితే ఆదోని మండల పరిధిలో 22 గ్రామాలకు చెందిన 202 మంది రైతులకు 167 ఎకరాల భూమికి డి పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి ఎమ్మెల్సీఅ కి 9.50 గంటలకు ఫోన్ చేసి , 10 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ లో పట్టాల పంపిణీ కార్యక్రమము జరుగుతుంది , ఎమ్మెల్యే వస్తున్నారు మీరు కూడా రావాలని రెవెన్యూ అధికారులు పిలిచారని , ముందస్తు సమాచారం లేకపోవడంతో ఆదివారం సెలవు కావడంతో అయన వ్యవసాయ భూమికి వెళ్లారు. కార్యక్రమం తెలియగానే హుటాహుటిన కార్యక్రమానికి హాజరు అయ్యారు. ప్రతిసారి ఇలాగే ఆహ్వానిస్తున్నారని , ప్రోటోకాల్ ప్రకారం ముందస్తు సమాచారం ఇవ్వడం లేదని , ఎమ్మెల్సీ కి తగిన విలువ కూడా ఇవ్వడం లేదని అధికారులపై ఎమ్మెల్యే సమక్షంలో మండిపడ్డారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ హల్ చల్

**నంద్యాల :** నంద్యాల జిజిహెచ్ లో ఓ వ్యక్తి హల్చల్ చేశాడు. ఫేక్ డాక్టర్ కోకల ప్రసాద్ తప్ప తాగి మహిళల మెడికల్ వార్డులో ప్రవేశించి,వైద్య పరీక్షలు చేస్తున్నట్లు నటించి , ముగ్గురు రోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. సెక్యూరిటీ సిబ్బంది అతన్ని చితకబాది,టూ టౌన్ పోలీసులకు అప్పగించారు.వివరాల్లోకి వెళ్తే సిరివెళ్ల మండలం వంకిందిన్నే గ్రామానికి చెందిన కొకల ప్రసాద్ నంద్యాలలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నారు. తెల్లవారుజామున సెక్యూరిటీ,వైద్య సిబ్బంది ఆదమరచి నిద్రపోతున్న సమయంలో ఆస్పత్రిలోకి ప్రవేశించారు. అప్పటికే మద్యం సేవించి ఉన్నట్లు గమనించారు. కొద్దిసేపు వార్డులన్నీ నిశితంగా ఫేక్ డాక్టర్ పరిశీలించాడు.స్త్రీల మెడికల్ వార్డులోకి ప్రవేశించి తాను వైద్యుడనని,రోగులకు పరీక్షలు చేయాలని అటెండర్స్ ను బయటికి పంపించి వేశారు. ప్రసాద్ తర్వాత పేషంట్ల కేస్ షీట్లను తీసుకొని రోగుల వద్దకు వెళ్లాడు. వైద్య పరీక్షలు చేస్తున్నట్లు నటిస్తూ,మహిళా రోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఇదేమిటిని ప్రశ్నించిన ఓ రోగి భర్తపై ఆగ్రహం చెంది,బయటకి పంపించేశాడు ఫేక్ డాక్టర్ ప్రసాద్. ఇతని ప్రవర్తన అనుమానించిన వైద్య సిబ్బంది,సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొని నిలదీశారు. కానీ తాను డాక్టర్ నని బుకాయించాడు ప్రసాద్. అతన్ని చితకబాది పోలీసులకు అప్పగించారు. టలీసులు అతనిపై కేసు నమోదు చేసుకుని కోర్టులో హాజరుపర్చి రిమాండ్ కు తరలించారు.

## తుఫాన్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

**అమరావతి** తుపాను బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వైయస్.జగన్ అధికారులతో సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ సెక్రటరీ ఇంతియాజ్, సీఎంఓ అధికారులతో సీఎం భేటీ అయ్యారు. తుపాను పరిస్థితులపై ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెల్లూరు ?కావలి మధ్య సగం ల్యాండ్ ఫాల్, సగం సముద్రంలో తుపాను గమనం ఉందని అధికారులు తెలిపారు. చీరాల బాపట్ల మధ్య పయనించి అక్కడ పూర్తిగా తీరం దాటనుందని ముఖ్యమంత్రికి వివరించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో తుపాను ప్రభావం ఈ ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతోందని తెలిపారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో సహాయ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లనూ అప్రమత్తంగా చేశామన్నారు. ఇప్పటివరకూ 211 సహాయ శిబిరాల్లో సుమారు 9500 మంది ఉన్నారని వెల్లడించారు. వారందరికీ మంచి సదుపాయాలు అందించాలని సీఎం ఆదేశించారు. సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

నెల్లూరు, తిరుపతి సహా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. మనుషులు, పశువులు మరణించినట్టు సమాచారం అందితే 48 గంటల్లోగా పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. తుపాను తగ్గిన వెంటనే ఎన్యుమరేషన్ కూడా ప్రారంభం కావాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం నిర్దేశించారు.

## రైతులకు భూసారం, భూసార పరీక్షల
# ఆవశ్యకతపై అవగాహన

**- వ్యవసాయ అధికారి,నాగార్జున రెడ్డి**



**నాగర్ కర్నూల్ :** వ్యవసాయ శాఖ-లింగాల రైతు వేదికలో నేడు ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం లో భాగంగా రైతులకు భూసారం, భూసార పరీక్షల ఆవశ్యకత పై అవగాహన వ్యవసాయ అధికారి,నాగార్జున రెడ్డి కల్పించడమైనది.

### భూసంరక్షణపై దృష్టి:

ఏటా జనాభా పెరుగుతోంది. ఈ క్రమంలోనే పారిశ్రామిక రంగం, నాగరికత, నగరీకరణ పెరుగుతోంది. కానీ అదే నిష్పత్తిలో నేల పెరగడం లేదు. దేశంలో 70 శాతం మంది ప్రజలు నేలను నమ్ముకునే జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో జనాభా అవసరాలకు అనుగుణంగా పంట ఉత్పత్తులను పెంచే క్రమంలో విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల నేల ఆరోగ్యం క్షీణిస్తోంది. పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని పంటలు పండడం కష్టమైంది. పెట్టుబడులు పెరిగి రైతులు నష్టాల పాలవుతున్నారు. ప్రజారోగ్యానికీ విఘాతం కలుగుతోంది. దీంతో భూ సంరక్షణ చర్యలు అనివార్యమయ్యాయి.

### భూసార పరీక్షల ద్వారా సమతుల్యత

భూసంరక్షణలో భాగంగా ప్రతి రైతూ కనీసం మూడేళ్లకోసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలి. ప్రకృతి వరప్రసాదమైన నేలలో సహజంగానే కొన్ని పోషకాలు ఉంటాయన్నారు. ఇటీవల నేల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉండడంతో భూసార పరీక్షల ద్వారా నేలలో ఉండే పోషకాలు తెలుసుకుని... అవసరమైన పోషకాలు సమపాళ్లలో అందించాలని సూచిస్తున్నారు. దీని వల్ల భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించి వాటి స్థానంలో వర్మీకంపోస్టు, పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల ఎరువు లాంటి సేంద్రియ పోషకాలు వినియోగించడం అత్యంత శ్రేయస్కరమని సూచించారు. భూసంరక్షణ చర్యలు చేపట్టి భావి తరాలకు బంగారు భూమిని బహుమతిగా అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి.
ఈ కార్యక్రమంలో ఏ ఈఓ సురేంద్ర రెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల జలాశయాలను
# పరిశీలించిన టీటీడీ ఛైర్మన్

**తిరుమల** శ్రీవారి అనుగ్రహంతో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు పూర్తిగా నిండాయని, దాదాపు ఏడాదికి సరిపడా తాగు నీళ్లు ఉన్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. మైచాంగ్ తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలో నిండిన జలాశయాలను మంగళవారం ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, 15 రోజుల క్రితం తిరుమల, తిరుపతిలలో నీటి కొరత ఎక్కువగా ఉన్నదని, దీనిని అధిగమించడానికి కండలేరు రిజర్వాయర్ నుండి నీటిని పంపింగ్ చేయాలని నిర్ణయించామన్నారు. నవంబరు 23వ తేదీ శ్రీవారి పాదాల చెంత అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ప్రారంభించినట్లు తెలిపారు. ఆ రోజు నుండే స్వామివారి అనుగ్రహంతో తిరుమల, తిరుపతిలలో ప్రారంభమైన వర్షాలు, గత రెండు రోజుల్లో 24 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.టీటీడీ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి డ్యాంల నుండి నీటిని విడుదల చేస్తారన్నారు. ఇందులో భాగంగా ఇవాళ తెల్లవారుఝామున గోగర్భం, పాప వినాశనం, ఆకాశగంగ డ్యామ్ గేట్లను అధికారులు తెరచి నీటిని బయటకు వదిలినట్లు వివరించారు.

## ప్రకృతి అందాలు సంతరించుకున్న తిరుమల కొండ

**తిరుమల** తుపాను ప్రభావం తిరుపతి నగరంలో తీవ్రంగా ఉంది. నగరంలో చాలా ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ప్రధాన ప్రాంతాల్లో రహదారులు నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాత్రి నుంచి కురుస్తున్న వానలకు వస్తున్న నీటితో.... కాలనీలు జలదిగ్బంధంలోకి వెళ్లిపోయాయి. రాత్రి నుంచి జాగారం చేస్తున్నామని... ఎన్నిసార్లు ఫోన్ చేసినా అధికారుల నుంచి కనీస స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి తలెత్తుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.తిరుపతి.. భక్తులతో పాటు అటు పర్యాటకులతోనూ కిటకిటలాడుతోంది. ఆధ్యాత్మికమే గాక అందమైన ప్రకృతి కూడా వెల్‌కమ్ చెబుతోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ చిగురుటాకులా వణుకుతుంటే.. తిరుమల కొండ మాత్రం ప్రకృతితో సింగారించుకుంది.కపిల తీర్థం వద్ద జలపాతం పరవళ్లు తొక్కుతూ ప్రకృతి ప్రేమికులను టెంపుల్ సిటీకి ఆహ్వానిస్తోంది.తిరుపతిలో రెండ్రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. శేషాచలం కొండ నుంచి వస్తున్న నీళ్లు కపిల తీర్థం జలపాతాలకు చేరుతున్నాయి. దీంతో కపిల తీర్థం వద్ద జలపాతాలు ఎంతో సుందరంగా కనిపిస్తున్నాయి. వెంకటేశ్వరుని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులు ఈ జలపాతాన్ని చూసి ఆనందంతో పరవశించిపోతున్నారు.ఆకాశగంగను తలపిస్తున్న కపిలతీర్థం అందాలను వీక్షించడానికి పర్యాటకులు పోటెత్తారు. ఈ సీజన్‌లో తిరుపతికి వచ్చే వారిని ప్రకృతి అందాలు కట్టిపడేస్తాయని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

# నాణ్యతలోపంపై సమగ్ర విచారణ

**- తిరుమల అన్న ప్రసాదం ఆరోపణలనూ భూమన స్పందన**

**తిరుమల** తిరుమలలో భక్తులకు వడ్డించిన అన్న ప్రసాదంలో నాణ్యత లోపంపై టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. కొందరు భక్తులు అన్నప్రసాదం బాగోలేదని చెప్పిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. బియ్యంలో నాణ్యత లోపంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్నప్రసాదం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇలాంటి ఘటన జరగలేదన్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో మరో 700 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని.. ఆ భక్తులకులేని ఇబ్బంది మిగిలిన భక్తులకు ఎందుకు ఎదురైందో తెలియడంలేదన్నారు.

ఇతర భక్తులను కొంత మంది భక్తులు రెచ్చగొట్టడం.. అక్కడ పని చేసే సిబ్బంది తాగుబోతులని ఆరోపించడం బాధాకరమన్నారు భూమన కరుణాకర్ రెడ్డి.తిరుమల అన్నప్రసాద కేంద్రం అత్యున్నతమైన ప్రమాణాలతో నడుస్తుందన్నారు భూమన. అన్నప్రసాద కేంద్రంలో సోమవారం రాత్రి అన్నం ఉడకలేదని భక్తులు ఆందోళన చేశారన్నారు. అన్న ప్రసాద కేంద్రం లో అందరికి అనుకూలంగా ఆహారాన్నీ తయారు చేస్తారని..అన్నప్రసాద కేంద్రం భక్తులు చేసిన ఆరోపణలలో నిజం ఉంటే సరిదిద్దుతామన్నారు.
దురుద్దేశంతో అన్నప్రసాద కేంద్రం పై ఆరోపణలు చెయ్యొద్దని.. అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి నాలుగు వేలమంది భోజనం చేస్తారన్నారు. వారిలో పదిమంది మాత్రమే అన్నం బాగాలేదని చెప్పడం పై ఆలోచించాలన్నారు.. ఒకవేళ అన్నప్రసాద కేంద్రం లో లోపాలు ఉంటే సరిదిద్దుతామమన్నారు భూమన కరుణాకర్ రెడ్డి.

## వైభవంగా ఆలయంలో మృత్యుంజయ స్వామికి అభిషేకం

శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో మృత్యుంజయ స్వామికి అభిషేక నిర్వహించారు. ముందుగా పాలు, పెరుగు, విభూతితో అభిషేకలు చేసి. స్వామివారికి చక్కగా గజమాలతో అలంకరించి. ఆలయ అర్చకులు పుష్పాలతో అర్చన చేసి కర్పూర హారతి స్వామి వారికి సమర్పించారు.ఈ అభిషేకం కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కరువు రైతును ఆదుకోవాలి

**- ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి బీమా పరిహారం చెల్లించాలి....**

**- రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు**



**దేవనకొండ :** కరువు నేపథ్యంలో నష్టపోయిన రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని అదేవిధంగా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని వలసలు నివారించాలని సీజనల్ హాస్టల్ లో ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల సమన్వయ కమిటీల పిలుపు మేరకు దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాసిల్దార్ వెంకటేష్ నాయక్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి వీర శేఖర్, సీఐటీయూ మండల కార్యదర్శి అశోక్ లు మాట్లాడుతూ జిల్లాను కర్నూలు జిల్లాగా ప్రకటించి, కరువు ప్రాంతాల్లో కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని పంటల బీమా నష్టం జరిగిన మేర ఇవ్వాలని డిమాండ్ చేశారు కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలకు గురవుతుందని గత మూడు సంవత్సరాలుగా వరుస కరువులతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయనా గత సంవత్సరం చేసిన అప్పుల పదనుండే విముక్తి అవుదామని ఈ సంవత్సరము కూడ అప్పులు చేసి వివిధ పంటలు సాగు చేసిన రైతులకు వర్షాభావ పరిస్థితులు వల్ల వేసిన పంటలు ఎండిపోవడంతో రైతులు కు దిక్కుతోచని పరిస్థితి నెలకొని ఉందని వారు అన్నారు పంటకు పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం కానరాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనులు లేకపోవడంతో జిల్లాలో అనేక మండలాల నుండి దూరప్రాంతాలకు వలసలు పోతున్నారని వారు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కర్నూలు జిల్లా ను మొత్తం కరువు జిల్లాగా ప్రకటించాలని కరువు ప్రాంతాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని పశువులకు పశుగ్రాసం అందజేయాలని, వలసలు నివారణకు చర్యలు చేపట్టి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు రాయుడు,మహేష్, గుడిమరాళ్ల కౌలుట్ల, రంగస్వామి రామాంజనేయులు ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన తీర్పును సిరసావిస్తున్నా
## ప్రజల సహకారంతోటి నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి చేశా

**- సీఎం కేసీఆర్ ఆలోచనలతో సంక్షేమం అభివృద్ధి పథకాల ఫలాలు అందించాం**
**- బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధైర్య పడవద్దు**
**- ఆరు గ్యారెంటీల అమలకు సహకరిస్తాం, లేకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తా**
**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి**



**పెద్దపల్లి** ప్రజలు ఇచ్చిన తీర్పును సిరసావిస్తున్నానని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఓదెల జడ్పిటీసి గంట రాములుతో కలి ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలతో సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం పథకాల ఫలాలు అందించామన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధైర్య పడవద్దని, ఆరు గ్యారెంటీల అమలకు సహకరిస్తామన్నారు. లేకుంటే ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామన్నారు. ఉన్మాదంతో కూడిన రాజకీయాలు చేస్తే వినాశనానికి దారితీస్తాయని అన్నారు. ఉన్మాదంతో కూడిన రాజకీయాలు వినాశనానికి దారితీస్తాయని, అలాంటి రాజకీయాలు చేయడం రాజకీయ నాయకులకు తగదని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా తనకు రెండుసార్లు అవకాశమిచ్చిన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల ప్రేమను మరిచిపోలేనని తెలిపారు. పదేళ్ళుగా తనవెంట నడిచిన కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులకు, ప్రజలకు దన్యవాదములు తెలిపారు. నియోజకవర్గంలో రూ.కోట్ల ఖర్చుతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్న ఆయన, పెద్దపల్లి పట్టణాన్ని మునిసిపాలిటీగా, ఆ తర్వాత జిల్లా కేంద్రంగా మార్చడంలో విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్స్, సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి, రైతుబంధు, మిషన్ భగీరథ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి, వేల సంఖ్యలో ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించినట్లు వివరించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని, కార్యకర్తలు, అభిమానులు అదైర్యపడవద్దని, కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిపేలా తమ పనితీరు ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలవగానే నియోజకవర్గంలో బెదిరింపుల పర్వం మొదలయ్యిందన్న ఆయన, పెద్దపల్లి, సుల్తానాబాద్ లలో కార్యకర్తలపై మూకుమ్మడి దాడులకు పాలపడటం దారుణమన్నారు. కార్యకర్తల ఆస్తులపీ దాడులు చేసి నష్టరచడం హేయమైన చర్యగా అభివర్ణించారు.

ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలతోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అంతమాత్రాన పేద కార్యకర్తలపై దాడులు చేయడం పిరికిపందల చర్య అని పేర్కొన్నారు. గెలుపు హుందాతనాన్ని ఇస్తుందని, కానీ ఉన్మాదంతో ఊగిపోవడం కాంగ్రెస్ పార్టీ నైజమా అని ప్రశ్నించారు. వ్యవస్థలను గౌరవించలేని వ్యక్తుల సంస్కారంగా భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు తుదివరకు అండగా ఉంటానని, ఎవరూ అదైర్య పడవద్దని వారికి భరోస కల్పించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మునిస్పల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, సుల్తానాబాద్ ఎంపిపి బాలాజీ రావు, మునిసిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోస్టర్
# ఆవిష్కరణ



**తుగ్గలి** ఆంధ్రప్రదేశ్ నందు మొదటిసారిగా నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త క్రీడా కార్యక్రమం "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమ పోస్టర్ ను మండల పరిషత్ అధ్యక్షురాలు ఆదెమ్మ, ఉపాధ్యక్షులు ఎర్ర నాగప్ప,ఎంపీడీవో సావిత్రి, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు లు మంగళవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన పురుషులు గానీ,మహిళలు గానీ డిసెంబర్ 12వ తేదీ లోపు ఆసక్తిగల క్రీడను ఎంపిక చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలని వారు తెలియజేశారు. డిసెంబర్ 15 నుండి "ఆడుదాం ఆంధ్రా" రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు తెలియజేశారు.గ్రామ సచివాలయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఈ టోర్నీ నిర్వహించబడుతుందని వారు తెలియజేశారు. నియోజకవర్గ స్థాయి,జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులను ప్రభుత్వ అందజేస్తుందని వారు తెలియజేశారు.
పురుషులకు మరియు మహిళలకు వేరువేరుగా క్రీడలో నిర్వహించబడతాయని వారు తెలియజేశారు.కావున ఆసక్తిగల వారు త్వరగా రిజిస్ట్రేషన్ చేయించుకొని "ఆడుదాం ఆంధ్రా" రాష్ట్రస్థాయి క్రీడా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి తిరుపాల్,పంచాయతీ కార్యదర్శులు అంకాలప్ప,రాజు నాయక్,గోపాల్, రాంపల్లి సర్పంచ్ మనీంద్ర,ఫిజికల్ డైరెక్టర్లు చందు నాయక్,వేణు,జొన్నగిరి హాస్టల్ వార్డెన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో ప్రజా సాధికార బస్సు యాత్ర

**అనంతపురం** అనంతపురం రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజా సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలనను అందిస్తున్నారని కొనియాడారు. బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పదవుల భర్తీ,సామాజిక వర్గాల సమన్యాయం చెయడంలో జగన్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు.

## ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్

**- మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారు**
**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**

**అనంతపురం :** మోసగాళ్ళు అంతా చేరి సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... నాలుగేళ్ల పాలనలో బలహీన వర్గాలు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బలహీన వర్గాల మాన, ధనః, ప్రాణాలకు విలువ లేదన్నారు. సినిమాలో విలన్ పాత్రని వైసీపీ మనుషులు పోషిస్తున్నారని విమర్శించారు. ఏపీ రాష్ట్రానికి మెయిన్ విలన్ జగన్ అని అన్నారు. బీసీలను 74 మందిని హతమార్చిన ప్రభుత్వం ఇది అని విరుచుకుపడ్డారు. రిజర్వేషన్‌లను తగ్గించడం, దళిత పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం ఇది అంటూ మండిపడ్డారు.దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం ఇది అని.. చంపిన వాళ్ళే సానుభూతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కుహనా మేధావులు అంత ప్రజల ముందుకు వస్తున్న మేరుగ నాగార్జున లాంటి వాళ్ళు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నలుగురు రెడ్ల చేతిలో రాష్ట్రం ప్రభుత్వం ఉందన్నారు. ఒకరికి ఉద్యోగం కానీ, కాంట్రాక్ట్ రావాలంటే ఎవరో ఒక రెడ్డి చెప్పాలన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని రెడ్లకు పాదాక్రాంతం చేసిన వీరా మాట్లాడేద అని అన్నారు. "బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులారా మీకు ఆత్మాభిమానం లేదా? వైసీపీ ది బస్సు యాత్ర కాదు దగాకోరుల దండయాత్ర, దండగమారి యాత్ర. ఈ వైసీపీ నయవంచలకు బుద్ధి చెప్పండి. రాయదుర్గంలో సామాజిక బస్సు యాత్ర తుస్సు మనడం ఖాయం" అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతం

**- సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు**
**- కోరుట్ల నియోజకవర్గం ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్**

**కోరుట్ల** అందరి సహకారంతో అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా ముగించడం జరిగిందని కోరుట్ల నియోజకవర్గ ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రశాంతంగా ముగియడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల నిర్వహణలో సహాయక రిటర్నింగ్ అధికారులు, ఏవోలు,సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రెసైడింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు ,వెబ్ కాస్టింగ్, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ అకౌంటింగ్ బృందాలు, ఏఈవోలు తదితరులు సంపూర్ణ సహకారం అందించారన్నారు.. అందరి సహకారంతో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగిందన్నారు.. ఎన్నికలు విజయవంతనికి సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు..

## కొడంగల్ కుర్రోడు..కుంభస్థలాన్ని కొట్టాడు

విషయం తెలిసిందే. తర్వాత ఎమ్మెల్యేలతో పర్సనల్‌గా డీకే శివకుమార్ మాట్లాడి వాళ్ల అభిప్రాయాలు తెలుసుకుని వాటి ఆధారంగా తయారు చేసిన నివేదికను కూడా అధిష్ఠానానికి పంపించారు. ఆ తర్వాత పరిశీలకులు కూడా ఢిల్లీకి వెళ్లి అగ్రనేతలతో భేటీ అయ్యారు. అయితే సీఎంగా రేవంత్ రెడ్డిపై ఇటు ఎమ్మెల్యేలు పూర్తి మద్దతు తెలపగా అటు అధిష్ఠానం కూడా మొగ్గు చూపింది. అయితే కొందరు సీనియర్ నేతలు ఏకీభవించకపోవటంతో ఈ విషయంపై కాస్త కసరత్తు జరిగింది. మంగళవారం ఉదయం కూడా తెలంగాణ సీఎం అభ్యర్థి ప్రకటనపై మల్లిఖార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మంగళవారం సాయంత్రంలోపు తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థి పేరు ప్రకటిస్తామని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సీఎం రేసులో ఉన్న టీ కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు.ఇదిలా ఉండగా కర్ణాటక డిప్యూటీ సీఎం, తెలంగాణ పరిశీలకుడు డీకే శివ కుమార్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. డీకే సోదరుడి నివాసంలో ఆయన్ను కలిశారు. సీఎం రేసులో ఉత్తమ్ కూడా ఉండగా డీకేతో భేటీ అయ్యారు. మరోవైపు ఖర్గే నివాసంలో రాహుల్, కేసీ వేణుగోపాల్, డీకే శివకుమార్ సమావేశమై చర్చించారు. రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రకటించటంతో పాటు ఆయనను ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే మిగతా సీనియర్లు నేతలు చేస్తున్న డిమాండ్లపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చారు. అగ్రనేతల భేటీ అనంతరం తెలంగాణ రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును ఫైనల్ చేశారు. ఈ నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

## దేశంలో పెరుగుతోన్న సైబర్ క్రైమ్స్

పోలీసులు, సీబీఐ,బ్యాంకు ఉద్యోగుల పేర్లతో పోన్లుచేయడం బాధితులను బెదిరించి డబ్బులు ఖాతాల్లోకి మళ్లించుకోవడంవంటి సైబర్ నేరాలు ఇటీవల భారీగా పెరిగాయి. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఎక్కువగా మోసం చేస్తున్నారు. యూట్యూబ్ వీడియోలకు లైక్ లు కొడితే డబ్బులు ఇస్తామని చెప్పి చాలా మందిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో 2022 నేరాలకు సంబంధించిన గణాంకాలను వెల్లడించింది. గతం కంటే క్రైం రేటు తగ్గినప్పటికీ.. సైబర్ క్రైం గణనీయంగా పెరిగిందని వివరించింది. ఇందులో 65 శాతం ఆన్ లైన్ మోసాలకు సంబంధించినవేనని పేర్కొంది. సైబర్ క్రైం బాధితుల్లో అన్ని వర్గాలు ఉన్నవారు ఉన్నప్పటికీ ఎక్కువగా మహిళలే ఉన్నారని వివరించింది. బాధితుల్లో 25 శాతం మహిళలే వివరించింది. వైట్ కాలర్ నేరాలుగా చెప్పుకునే సైబర్ ఆర్థిక నేరాలు దేశవ్యాప్తంగా 11.1 శాతం పెరిగాయని వివరించింది. 2022లో 1 లక్షా 93 వేల కేసులు నమోదయ్యాయి.

## బాపట్ల భయానకం

గంటల్లో ఇది పూర్తిగా తీరాన్ని దాటనుందని వెల్లడించింది. దీని ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 90-110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. కాబట్టి తుపాను తీరం దాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. తుపాను ప్రభావంతో మంగళవారం కోస్తాంధ్రలో చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. పలుచోట్ల భారీ నుండి అతిభారీ వర్షాలు కూడా పడతాయని వెల్లడించింది. మిచౌంగ్ తుపాను నేపథ్యంలో ఇప్పటికే కోస్తా తీరమంతా అప్రమత్తత కొనసాగుతోంది. తుపాను ప్రభావం ఉంటుందని అంచనా వేసిన అన్ని జిల్లాలకు ప్రభుత్వం ముందస్తుగానే నిధులు కేటాయించడంతో అధికారులు ఆ మేరకు సహాయక బృందాల్ని కూడా అందుబాటులో ఉంచారు. ముందు మచిలీపట్నం వద్ద తీరం దాటుతుందని భావించినా నెమ్మదిగా కదులుతూ మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి బాపట్ల వద్దే మిచౌంగ్ తుపాను తీరం దాటేసింది. దీంతో అధికారులు కాస్త ఊపిరిపీల్చుకుంటున్నారు.

## సర్కారులో "సారు"కు చోటు

వస్తున్నాయి. ఉన్నత విద్యావంతుడైన కోందండరాంను శాసనమండలికి పంపి ఆయనకు విద్యాశాఖను కట్టబెట్టాలని కాంగ్రెస్ భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఆయన్ను మంత్రిగా చేయటం కుదరకపోతే టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా నియమించాలని కాంగ్రెస్ భావిస్తోందట.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంలో నిరుద్యోగులది కీలకపాత్ర. తెలంగాణలో ప్రభుత్వం మారటానికి కారణమైంది నిరుద్యోగులే. గ్రూప్ 1, 2 నిర్వహణ విఫలం, పేపర్ లీకేజీలు, ఛైర్మన్‌ని మార్చకపోవటం వల్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వచ్చింది. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రచారఅస్త్రంగా వాడుకుంది. తాము అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా నిరుద్యోగుల బాధలు తెలిసిన నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు కోదండరాంకు ఇవ్వాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. నిస్వార్థ వ్యక్తులకు పదవి అప్పగిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందనే ఆలోచనలో హై కమాండ్ ఉందట. తద్వారా ఎంపీ ఎన్నికల్లోనూ యువతను తమవైపు తిప్పుకోవచ్చునని కాంగ్రెస్ భావిస్తోందట. ఇక ఆయనకు ఢిల్లీ పెద్దలు రాజ్యసభ అవకాశమిస్తామని అప్పట్లో హామీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే ఆయనకు ఏ పదవి ఇవ్వనున్నారనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

## జగన్ ప్రభుత్వం విఫలమైంది

పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, ప్రజలు ఇంకా ఇబ్బందుల్లోనే ఉన్నారని చెప్పారు. తుపాను వల్ల నారా లోకేష్ యువగళం కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. తుపాను తర్వాత ఆయన యాత్ర తిరిగి ప్రారంభమవుతుంది. తిరిగి యాత్ర ప్రారంభమైన తర్వాత తుపాను ప్రభావిత ప్రాంతాలను కూడా ఆయన సందర్శిస్తారు. బాధితులతో నేరుగా మాట్లాడతారు. అటు టీడీపీ నేతలు కూడా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో దెబ్బతిన్న పంటలను టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పరిశీలించారు. బాధితులతో ఆయన మాట్లాడారు. జోరువానలో కూడా ఆయన బాధితుల దగ్గరకు వెళ్లి వారిని పరామర్శించారు. వర్షంలో తడుస్తున్న ధాన్యాన్ని రైతులు కాపాడుకోడానికి ఇబ్బంది పడుతున్నారని చెప్పారు రామానాయుడు. పలువురు రైతులు ఆయన వద్ద తమ ఆవేదన వెలిబుచ్చారు. చేతికి అందిన పంట నోటి దగ్గరకు రాకుండా పోయిందని, తాము తీవ్రంగా నష్టపోయామని చెప్పారు రైతులు. తుపాను హెచ్చరికలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు రామానాయుడు. అందుకే భారీ స్థాయిలో ఇప్పుడు పంట నష్టం జరిగిందని ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే నిమ్మల డిమాండ్ చేశారు. మరోవైపు తుపాను తీరం దాటడంతో ఇప్పుడిప్పుడే కోస్తా జిల్లాల్లో పరిస్థితి అదుపులోకి వస్తోంది. వర్షం తగ్గి, గాలుల ప్రభావం కూడా తగ్గుతోంది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి అక్కడే ఆహారం అందిస్తున్నారు. పూర్తిగా తుపాను ప్రభావం తగ్గిన తర్వాతే పునరావాస శిబిరాలు ఖాళీ చేయిస్తారని తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన నేతలు పునరావాస శిబిరాల్లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం జగన్ కూడా ఇప్పటికే తుపాను పరిహారాన్ని ప్రకటించారు. పునరావాస శిబిరాల్లో ఉన్నవారికి నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించి ఇంటికి పంపించాలని చెప్పారు. ఇల్లు కోల్పోయిన వారికి 10వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. అయితే ప్రతిపక్షం మాత్రం ప్రభుత్వం తుపాను సాయంలో విఫలమైంది అని విమర్శించడం విశేషం.

## చంద్రబాబుపై సీఐడీ పీటీ వారెంట్లు

ఇసుక, మద్యం అంశాల్లో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ వరుసగా పీటీ వారెంట్లు దాఖలు చేసింది. అయితే ఈలోపు చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఈ పీటీ వారెంట్లను తోసిపుచ్చింది.చంద్రబాబుకు ప్రస్తుతానికి స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో మాత్రమే బెయిల్ వచ్చింది. మిగిలిన ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం అంశాల్లో బెయిల్ రావాల్సి ఉంది. ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, మద్యం, ఇసుక కేసుల్లో బెయిల్ అంశం ఏపీ హైకోర్టులో విచారణ జరుగుతోంది. మరోవైపు చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఆయన మళ్లీ జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ముందుగా చంద్రబాబుఈనెల 7న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏపీలో ఓట్ల అక్రమాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. ఈ నెల 10న కేంద్ర ఎన్నికల కమిషన్ చెందిన బృందం రాష్ట్రానికి రానుంది. రాష్ట్రానికి వచ్చే ముందే ఢిల్లీ వెళ్లి సీఈసీని కలవాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఈనెల గురువారం ఢిల్లీకి చంద్రబాబు పయనం వెళ్లనున్నారు.

## కేసీఆర్‌ను ఆయన పథకాలే ముంచాయా.?

లబ్దిదారులు నమ్మలేదు. బీఆర్ఎస్ పార్టీకి గతంలో ఎప్పటినుంచో ఓటు వేస్తున్న వారిలో చాలా మందికి ఈసారి సంక్షేమ పథకాల లబ్ది జరగలేదు. కేవలం బీఆర్ఎస్ నేతలు మాత్రమే వీటితో లబ్ది పొందారు. దీంతో అసలైన లబ్దిదారులు తమకు పథకాలతో లబ్ది జరక్కపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారు.

అదే సమయంలో కర్నాటకలో ఆరు గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో వారిని ఆకట్టుకుంది. ఇది సహజంగానే బీఆర్ఎస్ కొంపముంచిందని లోక్ నీతి-సీఎస్డీఎస్ సర్వే చెబుతోంది.

## ఏడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేను ఓడించిన రోజు కూలీ

వేశాయి. కానీ, ఫలితాలు మాత్రం తారుమారయ్యాయి. ఇక, హస్తం పార్టీ నుంచి బరిలో నిలిచిన డిప్యూటీ సీఎం సహా పలువురు ప్రముఖులు పరాజయం చవిచూశారు. అలాగే, ఓ అనామకుడి చేతిలో ఏడుసార్లు ఎమ్మెల్యే, మంత్రి ఓడిపోవడం గమనార్హం. ఆ సామాన్యుడి విజయం రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది.కొడుకును అలర్లి మూకలు పొట్టనబెట్టుకోవడంతో న్యాయం కోసం రోజు కూలీ అయిన ఈశ్వర్ సాహు పోరాటం చేశారు. తనకు న్యాయం దొరక్కపోవడంతో కడుపు మండి ఎన్నికల బరిలో దిగారు. అతడికి బీజేపీ టిక్కెట్ ఇవ్వడంతో.. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి రవీంద్ర చౌబేపై విజయం సాధించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఎమ్మెల్యేగా ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో అడుగుపెట్టి పెను సంచలనం సృష్టించారు. సాజా నియోజకవర్గం నుంచి ఈశ్వర్ సాహు 5,196 ఓట్ల మెజార్టీతో గెలుపొంది జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. ఈ ఎన్నికల్లో సాహుకు 1,01,789 ఓట్లు, కాంగ్రెస్ మంత్రి రవీంద్ర చౌబేకు 96,593 ఓట్లు వచ్చాయి.2013 అసెంబ్లీ ఎన్నికల తప్ప 1985 నుంచి సాజా నియోజకవర్గం నుంచి చౌబే గెలుపొందుతూ వచ్చారు. భూపేశ్ బఘేల్ క్యాబినెట్‌లో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేసిన రవీంద్ర చౌబే.. 2009 నుంచి 2013 వరకూ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఇక, ఎన్నికల ప్రచారంలో మంత్రి చౌబేపై పదే పదే ఎదురుదాడి చేసిన ఈశ్వర్ సాహు.. ప్రజాప్రతినిధిగా ఆయన తన కర్తవ్యాన్ని పూర్తిగా నిర్వర్తించలేకపోయారని దుయ్యబట్టారు. అంతేకాదు, తన కొడుకును చంపిన హంతకులకు కొమ్ము కాశారని ఆరోపించారు. కాగా, ఈశ్వర్ సాహు కుమారుడు భువనేశ్వర్ సాహు ఈ ఏడాది ఏప్రిల్‌లో బెమెతార జిల్లా బిరాన్‌పూర్ గ్రామంలో జరిగిన మతఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయాడు. వేర్వేరు కమ్యూనిటీలకు చెందిన ఇద్దరు విద్యార్థుల మధ్య సైకిల్ ఢీకొట్టిన విషయంలో జరిగిన గొడవ రెండు వర్గాల మధ్య ఘర్షణగా మారిపోయింది. ఇది క్రమంగా ఆ ప్రాంతంలో మత ఘర్షణకు దారితీసింది. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల చేతుల్లో సాహు హత్యకు గురయ్యాడు. అతడ్ని ఇంటి నుంచి లాక్కెళ్లి అతి దారుణంగా కత్తులతో పొడిచి చంపారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులపై కూడా మూకలు రాళ్లు రువ్వి, వారి వాహనాలకు నిప్పంటించాయి.

## మిచౌంగ్ తుపానుపై సీఎస్ కీలక ఆదేశాలు

కాన్ఫరెన్స్ నిర్వహించారు.రెండు రోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే ఉన్నందున ముందు చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. ఇప్పటికే పూర్తిగా నిండిన చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు. ప్రధానంగా వరదలు వచ్చే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని , అందుకు తగిన విధంగా పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు సీఎస్ శాంతికుమారి.మిచౌంగ్ తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాలతోపాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, ఈ తుఫాను ప్రభావంతో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన...!!

**- కిష్టాపూర్ బీఆర్ఎస్ నాయకులు**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గెలుపొందిన సందర్భంగా మంగళవారం నాడు కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో సుమారుగా 20 మంది బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన కిష్టాపురం బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మీ కుటుంబంలో ఒక ఆడబిడ్డగా ఆదరించినందుకు ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ కుటుంబ సభ్యురాలుగా జీవితం మొత్తం మీ సేవకురాలుగా పనిచేసే నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు పోవడానికి తన వంతురాశక్తులతో కృషి చేస్తానని వారు తెలిపారు కిష్టాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవడానికి మరియు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్తకు అందే విధంగా కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదావరి వెంకట రాములు, ఉప సర్పంచ్ కొండపురం కృష్ణ , యువజన గ్రామ అధ్యక్షుడు వరిగుంతం నాగరాజు , గ్రామ అధ్యక్షులు అక్కే రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రే నారాయణ, శేరిపల్లి రాజయ్య, అక్కే శీను, పెద్దక్కే శేఖర్, మల్లేష, బిఆర్ఎస్ యువ నాయకులు మల్కే నరేందర్, మాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ఏలుతున్న ఫ్యామిలీని ముంచేసిన సునామీ రేవంత్ రెడ్డి





**(ప్రజాప్రశ్న ప్రత్యేకం)** హూ ఇస్ హి.? అని ఎగతాళి చేశారు. అతనెవరో ఇవాళ కళ్లకు కనబడుతోంది. రవ్వంత రెడ్డి అంటూ తక్కువ చేశారు. రవ్వ కాదు.. అది అగ్గి రవ్వ అన్న విషయం అర్థమైంది. కేసీఆర్ స్టేచర్ కు సరిపోయే కేరక్టర్ అటువైపుందా అన్నారు. ఆ కొండను ఢీకొట్టిన కేరికేచర్ ఇదీ అని చూపించాడు. ఓ చిన్న చినుకై వానై వరదై తొమ్మిదేళ్లుగా తెలంగాణను ఏలుతున్న రాజకీయ కుటుంబాన్ని ముంచేసిన ఆ సునామీనే అనుముల రేవంత్ రెడ్డి.రేవంత్ రెడ్డి విద్యార్థిగా ఉన్నప్పుడు జూబ్లిహిల్స్ కొండల్లో స్నేహితులతో కలిసి సరదాగా సైకిల్ రేసులు చేసేవారు. అందులో నెగ్గినప్పుడు మిత్రులంతా అభినందిస్తుంటే ఈ రేసే కాదు నేను ఈ రాష్ట్రానికి సీఎం రేసులో కూడా ఉంటా అది కూడా నెగ్గుతా అన్నరట రేవంత్ అప్పట్లో ఆయనకు నిజంగా అంత డిటర్మినేషన్ ఉందేమో అది నిజమైంది. కొండారెడ్డి పల్లె అనే చిన్న ఊళ్లో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన ఓ కుర్రాడు ఏకంగా కుంభస్థలాన్నే కొట్టాడు. తెలంగాణ గడ్డమీద కేసీఆర్ ను కొట్టేవారున్నారా అనే సందేహాలను పటాపంచలు చేశాడు. దశాబ్దాల తెలంగాణ ఆకాంక్షలను అధికారంలో ఉండగా నెరవేర్చి అదే తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ అయ్యాడు ఇవాళ తెలంగాణ గడ్డా మీద కాంగ్రెస్ జెండా ఎగరేయగలుగుతోందంటే అది నిస్సందేహంగా రేవంత్ వల్లే అన్నది నిర్వివిదాంశం. ఎప్పుడూ ఓవర్ క్రౌడ్ తో నడిచే కాంగ్రెస్ రైలుబండిలో లీడర్లు, సీనియర్లు, సలహాదారాలకు కొదవేంలేదు. కొంతమంది ఈ విషయాన్ని పైకి ఒప్పుకోకపోవచ్చు గాక కానీ అంతర్గతంగా అందరూ అంగీకరించే విషయం రేవంత్. కాంగ్రెస్ హామీలు, కర్ణాటక ఎన్నికలు, రాహుల్ గాంధీ పర్యటనలు, ప్రభుత్వం వ్యతిరేకత, కేసీఆర్ కుటుంబంపై కోపం ఇలా కారణాలు చాలా ఉన్నాయి కానీ వీటన్నింటినీ కలిపి కాంగ్రెస్ వైపు నడిపిన సారథి మాత్రం రేవంతే.కాంగ్రెస్ పార్టీకి ముందుగా సీఎంలను ప్రకటించే సాంప్రదాయం లేదు. సోమవారం (డిసెంబర్ 4న) జరిగే సీఎల్పీ సమావేశంలో రేవంత్ రెడ్డినే ఎన్నుకునే అవకాశం ఉంది. అన్నీ అనుకూలించి తెలంగాణ మూడో ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణం చేస్తారన్న నమ్మకం కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉంది.ఓ చిన్న నాయకుడిగా రాజకీయ పయనం ప్రారంభించి అత్యంత బలసమైన స్థానానికి చేరిన లీడర్ గా రేవంత్ ప్రస్థానం మొత్తం ఆసక్తికరంగా ఉంటుంది. రేవంత్ పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేదు. పార్టీ బ్యాకప్ లేదు. అసలతనెప్పుడూ అధికారపార్టీలో కూడా లేదు. ముందు లీడర్ గా నిరూపించుకుని ఆ తర్వాత రాజకీయ పార్టీల్లో చేరాడు. ఓ విద్యార్థి నేతగా మొదలుపెట్టి ఇప్పుడు రాష్ట్రాధినేతగా ఎదిగారు. రాజకీయం మొత్తం పోరాటమే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపక్షంతో పోరాటం. పార్టీలో ఉన్నప్పుడు సొంతవాళ్లతో పోరాటం సమస్యలతో పోరాటం సీఎంతో పోరాటం. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఈ పోరాట పంథా అన్నదే వీడలేదు. అదే రేవంత్ ను ఆ స్థానంలో నిలబెట్టింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా) కొండారెడ్డి పల్లె అనే చిన్న గ్రామంలో జన్మించిన రేవంత్ రెడ్డి ముందు ఏబీవీపీలో విద్యార్థి నాయకుడుగా ఉన్నారు. 2006లో మిడ్జెల్ మండలం జెడ్పీటీసీగా ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇండిపెండెంట్ గా రేవంత్ గెలవడం సంచలనంగా నిలిచింది. అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ గెలిచిన వెంటనే నేరుగా వెళ్లి టీడీపీలో చేరారు. రేవంత్ స్పీడు, స్పీచ్ చూసి తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు ఆయన్ను ఎంకరేజ్ చేశారు. చాలా మంది సీనియర్ లీడర్లకన్నా బాగా ఎదిగారు. టీడీపీ అధికార ప్రతినిధిగా అప్పట్లో వైఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 2009 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి అప్పటికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గురునాథ్ రెడ్డిని ఓడించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014లో మరోసారి కొడంగల్ నుంచి గెలిచి టీడీపీ ఫ్లోర్ లీడర్ అయ్యారు. తెలుగుదేశం శాసనసభాపక్ష నేతగా రేవంత్ కు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మధ్య టగ్ ఆఫ్ వార్ నడిచింది. కాంగ్రెస్ పెద్ద పార్టీ అయినప్పటికీ రేవంత్ ను ఎదుర్కొవడానికి అధికార పక్షం ఇబ్బంది పడేది. అనేక సార్లు ఆయన్ను సస్పెండ్ చేశారు. తెలంగాణ టీడీపీని బీఆర్ఎస్ ఖాళీ చేసేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో 2017లో కాంగ్రెస్ లో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా 2018 లో ఉన్నప్పటికీ అప్పటికి కాంగ్రెస్ లో పూర్తి ప్రాధాన్యం దక్కలేదు. ఆ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓడిపోయినా 2019లో మల్కాజగిరి ఎంపీగా గెలవడం రేవంత్ కు కలిసొచ్చింది. ఆ తర్వాత ఏకంగా టీపీసీసీ ప్రెసిడెంట్ అయ్యి అధిష్టానం వద్ద తన మాట నెగ్గేలా చేసుకున్నారు. రేవంత్ ఎంత దూకుడైన నేత అయినా కాంగ్రెస్ లో మాత్రం సంయమనం పాటించారు. మాటకు మాట చేతకు చేత అన్నట్లు ఉండే రేవంత్ కాంగ్రెస్ సీనియర్లు, సహచరులు తనపై చేసిన విమర్శలను కాచుకున్నారు. ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సీనియర్లు కామెంట్లు చేస్తే ఇంటికెళ్లి బ్రతిమాలారు. టీడీపీ వాళ్లకి పదవులిచ్చారు అంటే నిమిషాల్లో రాజీనామాలు చేయించారు. ఎవ్వరు ఎలా ఇబ్బందులు పెట్టాలి





అని చూసినా తనదైన సమయం కోసం రేవంత్ ఎదురుచూశారు.కర్ణాటక ఎన్నికల ఫలితాలు అనుకోని బలాన్నిచ్చాయి. కాంగ్రెస్ ఆరు హామీలు అస్త్రాలుగా మారాయి. రాహుల్ గాంధీ అడ లభించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో చెలరేగిపోయారు. అటు ప్రత్యర్థులపై ఎగ్రెసివ్ గా ఇటు పార్టీలో ప్రత్యర్థులకు అవకాశాలివ్వకుండా తనదైన శైలిలో ముందుకెళ్లారు. ఎంత మంది సీనియర్లున్నా ఓటమి భయంతో వారంతా తమ తమ నియోజకవర్గాలు కూడా కదల్లేని పరిస్థితి ఉంటే రేవంత్ ఒక్కడే దాదాపు 90 నియోజకవర్గాలు తిరిగాడు. కేసీఆర్ పై కామారెడ్డి లో నామినేషన్ వేసి సవాలు విసిరాడు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజానీకానికి విపరీతమైన అభిమానం. రాష్ట్రాన్ని సాధించిన ధీరుడిగా రాజకీయ దురంధరుడిగా కేసీఆర్ చరిష్మాను తట్టుకోగల నేత మరొకరులేరు అనుకుంటున్న తరుణంలో కేవలం కేసఆర్ ను మాత్రమే టార్గెట్ చేసి రేవంత్ పోరాటయోధుడిగా నిలిచారు. ఇందుకోసం ఎన్ని ఇబ్బందులు వచ్చినా భరించారు. కేసీఆర్ తో సరిసమానమైన స్థాయి అనకపోయినా కేసీఆర్ కు తగిన ప్రత్యర్థి అన్న కీర్తిని సంపాదించారు. అందుకే తెలంగాణ సమాజం కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడు వారికి రేవంత్ కనిపించాడు. రేవంత్ రెడ్డి ఇప్పుడు రాజకీయ ప్రయాణం మరో మలుపు తిరగబోతోంది. సహజంగానే దూకుడుగా ఉండే రేవంత్ పరిపాలనలో ఎలా ఉంటారో అన్న ఆసక్తి ఉంది. కాంగ్రెస్ వస్తే ఏం జరుగుతుంది రేవంత్ కు ఉన్న బ్యాక్ గ్రౌండ్ ఏంటి అంటూ బీఆర్ఎస్ ఎన్నికలకు ముందు చాలా ఆరోపణలు చేసింది. ఆ భయాలకు తగిన కారణాలు లేకపోలేదు. ఇప్పుడు అవన్నీ తప్పు నిరూపించాల్సిన బాధ్యత రేవంత్ దే. కొత్త బాధ్యతల్లో కూడా ఒదిగిపోయి తాను రాజకీయం చేయగలను పరిపాలకుడిగానూ నిరూపించుకోగలను చూపించాల్సిన బాధ్యత కూడా ఆయనదే. ఒక్కసారి అధికార పార్టీలో లేకుండా మంత్రిగా అనుభవం చూడకుండా నేరుగా ప్రభుత్వాధినేత అవుతున్న కాంగ్రెస్ సారథి తెలంగాణ ప్రగతి రథసారథిగా మారతాడా లేదా అన్నది కాలం చెప్పాలి.



## ఆకట్టుకుంటున్న నితిన్, సిద్దు

# జొన్నలగడ్డ ఫన్ ఇంటర్వ్యూ

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న తాజా చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. డిసెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నితిన్, వంశీ అండ్ శ్రీలీల టీం ఇప్పటికే ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా డీజే టిల్లు ఫేం సిద్దు జొన్నలగడ్డతో ఫన్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు నితిన్. ఈ ఇంటర్వ్యూ ప్రోమోను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇవాళ ఇంటర్వ్యూ ఫుల్ వీడియోను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన డేంజర్ పిల్లా, బ్రష్ వేసుకో పాటలతోపాటు టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ చిత్రంలో యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

ఈ మూవీని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇందులో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం. నితిన్ మరోవైపు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో ఇప్పటికే ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యేర్నేని, వై రవి శంకర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. రీసెంట్‌గా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సైన్ చేసిన టీ షర్ట్‌ను నితిన్‌కు బహుమతిగా అందించగా.. నెట్టింట వైరల్ అవుతుందని తెలిసిందే. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

# యష్ అభిమానులకు గుడ్‌న్యూస్

## - ఆ రోజు సినిమా టైటిల్ ప్రకటన



‘కేజీఎఫ్’ సిరీస్ చిత్రాలతో దేశవ్యాప్తంగా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నారు కన్నడ హీరో యష్. ‘కేజీఎఫ్-2’ తర్వాత ఆయన తదుపరి సినిమా కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ చేయబోయే సినిమా ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తి పెరిగింది. ‘యష్-19’ అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా అప్‌డేట్‌ను అందించారు యష్. డిసెంబర్ 8న ఈ సినిమా టైటిల్ ప్రకటన ఉంటుందని తెలిపారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన దర్శకుడి వివరాలను యష్ వెల్లడించనప్పటికీ.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వ బాధ్యతలను తీసుకోనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా లొకేషన్ సెర్చ్ కోసం యష్ శ్రీలంకలో పర్యటిస్తున్నట్లు సమాచారం.

## కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్

# ఇంటికి వెళ్లిన నాని

టాలీవుడ్ మూవీ లవర్స్‌తోపాటు నాని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం హాయ్ నాన్న. శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో న్యాచురల్ స్టార్ నాని హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాని 30 (ఔజీనితి 30)గా తెరకెక్కుతున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని అండ్ టీం ఇప్పటికే ప్రమోషన్స్ లో



ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే అభిమానులతో సెషన్‌లో కూడా పాల్గొన్న నాని పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషనల్ యాక్టివిటీస్‌పై ఫోకస్ పెట్టాడు నాని. ఇందులో భాగంగానే కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికెళ్లాడు. ఈ ఇద్దరూ బ్రేక్ ఫాస్ట్ టైంలో హాయ్ నాన్న సినిమాలతోపాటు పలు విషయాలపై చర్చించారు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగనున్న ఈ మూవీలో బేబి కియారా ఖన్నా నాని కూతురుగా నటిస్తోంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి లాంచ్ చేసిన టైటిల్ గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ సమయమా సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు.

## ‘హరోం హర’

# నా మలుపు తిప్పింది



మామామశ్చీంద్ర తర్వాత సుధీర్ బాబు నటిస్తున్న చిత్రం ‘హరోం హర’. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదల అవగా ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. 7 రోజుల్లోనే 10 మిలియన్ వ్యూస్ సాధించి యూట్యూబ్?లో ట్రెండింగ్‌లో నిలిచి సుధీర్‌బాబు ఈసారి తప్పనిసరిగా భారీ హిట్ కొడుతాడనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈక్రమంలో టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించి మీడియాతో చిట్‌చాట్ చేశారు. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమాను గతంలో ‘సెహరి’ అనే చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. ‘రెడ్, నేల టికెట్టు’ సినిమాల్లో కథానాయికగా చేసిన మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నది. ఈ సందర్భంగా మీడియాతో సుధీర్‌బాబు మాట్లాడుతూ ‘బడ్జెట్ విషయంలో ఎక్కడా తగ్గకుండా నిర్మాతలు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని, డైరెక్టర్ నన్ను సరికొత్తగా ప్రజెంట్ చేశాడని, నా నట విశ్వరూపం చూస్తారని అన్నారు.

# నేనలా మాట్లాడలేదు

## కృతి సనన్



జాతీయ పురస్కార గ్రహీత కృతి సనన్ ట్రేడింగ్ మాధ్యమాలను సపోర్ట్ చేస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే! బాలీవుడ్ టాక్‌షో కాఫీ విత కరణ్‌లో ఆమె ట్రేడింగ్ మాధ్యమాలను ప్రోత్సహించారని పలు కథనాలు వచ్చాయి.

దీనిపై వివరణ ఇస్తూ కృతి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ‘కొన్ని మీడియా సంస్థలు నేను మాట్లాడని వాటిని ప్రచారం చేశాయి. ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లతో నాకు అనుబంధం ఉందని రాశారు. అవన్నీ పూర్తిగా అవాస్తవం.

నేను ఈ అంశంపై ఎప్పుడూ మాట్లాడలేదు. ఇలాంటి తప్పుడు కథనాలు, నివేదికలపై నేను చట్టపరమైన చర్యలు తీసుకున్నాను. లీగల్ నోటీసులు జారీ చేశాను. ఇలాంటి తప్పుడు రిపోర్టుల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను’ అంటూ ఇనస్టా స్టోరీలో పోస్ట్ చేశారు.

మిమి చిత్రం తన నటనకుగానూ ఉత్తమ నటిగా ఈ ఏడాది జాతీయ అవార్డును అందుకున్న కృతిసనన. ఇటీవల ‘గణపథ్: ఎ హీరో ఈజ్ బోర్న్’తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో మూడు సినిమాల్లో నటిస్తున్నారు. అలాగే ‘దో పత్తి’ అనే చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# హృతిక్ రోషన్ లుక్ అదుర్స్



హృతిక్ రోషన్ తాజాగా నటిస్తున్న చిత్రం ఫైటర్ .. వన్ ఆఫ్ ది మోస్ట్ అవైటెడ్ సినిమాగా ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్, దీపికా పదుకొనే ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా వయాకామ్ 18 స్టూడియోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి హృతిక్ లుక్‌ను, క్యారెక్టర్ డిటెయిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. హాలీవుడ్ చిత్రం టాప్ గన్ తరహాలో మన దేశం నుంచి మొట్టమొదటి సారిగా ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈసినిమాలో ఆయన ఎయిర్ డ్రాగన్స్ విభాగంలో స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా అనే స్క్వాడ్రన్ పైలట్ పాత్రలో కనిపించబోతున్నాడు.

# జర్నలిస్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# టీజేఎస్ఎస్ కంగ్రాట్యులేషన్స్

- కొత్త ప్రభుత్వానికి సంఘం తరపున ఆహ్వానం
- ప్రజలందరికీ ఉత్తమ పరిపాలన అందిస్తారని ధీమా
- జర్నలిస్టులపై ప్రత్యేక మమకారం ఉండాలని విజ్ఞప్తి
- సమస్యల కుప్పగా మారిన మీడియా వ్యవస్థ ప్రక్షాళన

**( తేజ వ్యాసు బెస్త- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**





తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) శుభాకాంక్షలు తెలియజేసింది. రాష్ట్రంలో రేవంత్ నేతృత్వంలో ఏర్పడనున్న కొత్త ప్రభుత్వానికి ఆహ్వానం పలుకుతున్నామని వెల్లడించింది.

### విలేఖరి ముఖ్యమంత్రికి స్పెషల్ కాంగ్రాట్స్ : టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

రేవంత్ రెడ్డి విద్యార్థి జీవితం తర్వాత కొంత కాలం పాత్రికేయుడిగా కొనసాగిన సందర్భంగా సంఘం ప్రత్యేక శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేస్తోందని టీజేఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ అన్నారు. 30 సంవత్సరాల కిందట జాగృతి వారపత్రిలో విలేఖరుగా ఉన్న వ్యక్తి రాష్ట్రానికి నాయకత్వం వహించడం, ముఖ్యమంత్రి కావడం జర్నలిస్ట్ సమాజానికే గర్వకారణమన్నారు. పాత్రికేయుడిగా పనిచేసిన వారికి విశాల హృదయం ఉంటుందని, ప్రజా సమస్యలపై అవగాహన ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే ప్రజా సమస్యలను అర్థం చేసుకుని, వేగంగా తీర్చే శక్తి సైతం ఉంటుందని ఆయన కొనియాడారు.

### సీఎంగా బాధ్యతలు చేపట్టాక కార్యచరణ..

డిసెంబర్ 7న తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తారని, ఈ మేరకు ప్రజా భవన్ (ప్రగతి భవన్), అంబేద్కర్ సచివాలయంలో నిత్యం అందుబాటులో ఉంటారని ఆశిస్తున్నట్లు గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. మరోవైపు 'ముఖ్యమంత్రి ప్రజా దర్బార్' నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి, ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.

### 10 ఏళ్లలో ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు..

ఇదే సమయంలో తెలంగాణ జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. గత 10 ఏళ్లలో జర్నలిస్టులు భయపడే పరిస్థితి వచ్చిందని, చాలా అంశాలు పెండింగ్'లో ఉన్నాయని వివరించారు. మరోవైపు జర్నలిజం, మీడియా వ్యవస్థను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని, నకిలీ జర్నలిస్టులను ఏరివేయాలని కోరుతున్నట్లు తెలిపారు. నిజమైన పాత్రికేయులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తరపున విధివిధానాలు ఖరారు చేయాలని అభ్యర్థించారు.

### ఆర్ఎన్ఐ నంబర్ ఉంటే అక్రిడిటేషన్లు..

ఆర్ఎన్ఐ ఉన్న చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ సంఖ్యను పెంచాలని, సీనియారిటీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, వైద్య సదుపాయం లిమిట్ పెంపు(నగదు రహిత సేవలు),

బీమా సౌకర్యం, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్య, మీడియా కుటుంబాలకు రక్షణ, జర్నలిస్టులకు టోల్ గేట్ రుసుం మినహాయింపు, మీడియా అకాడెమీకి కొత్త ఛైర్మన్ నియమిస్తూ పూర్తిస్థాయిలో ప్రక్షాళన, క్యాపిటల్ ఫండ్'గా రూ.100 కోట్లు కేటాయింపు లాంటి అంశాలను యుద్ధ ప్రాతిపదికన పట్టాలెక్కించాలని కోరుతున్నారు.

1. ఆర్ఎన్ఐ ఉన్నవాళ్లకు అక్రిడిటేషన్లు పెంచాలి
2. ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు
3. నగదు రహిత వైద్య సదుపాయం కోసం లిమిట్ పెంచాలి
4. పాత్రికేయులతో సహా కుటుంబానికి బీమా సౌకర్యం
5. జర్నలిస్టుల ఫ్యామిలీకి రక్షణ
6. టోల్ గేట్ రుసుం మినహాయింపు
7. మీడియా అకాడమీకి కొత్త ఛైర్మన్
8. మీడియా వ్యవస్థ పూర్తి స్థాయి ప్రక్షాళన
9. రూ.100 కోట్ల క్యాపిటల్ ఫండ్
10. బీసీజే, ఎంసీజే కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు

**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది జర్నలిస్టుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన మేనిఫెస్టో అమలు చేస్తూ, అదనంగా ప్రకటించని పథకాలు, ప్రత్యేకమైన స్కీములు తీసుకువచ్చి పేద పాత్రికేయులను, నిజమైన మీడియా ప్రతినిధులను ఆదుకోవాలని గౌటి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.**



## పార్లమెంటులో తెలంగాణ ఉద్యమ వీరుడు

# పొన్నంకు మంత్రి యోగం

- హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ కాంగ్రెస్ నేత
- బీఆర్ఎస్ అభ్యర్థి వొడిదెల సతీష్'ను చిత్తు చేసిన పొన్నం
- హుస్నాబాద్ నుంచే కేసీఆర్ పతనం షురూ



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ తొలి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో పొన్నం ప్రభాకర్ చేరనున్నారు. ఈ మేరకు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా భారీ విజయంతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి వొడిదల సతీష్'ను చిత్తుగా ఓడించారు.

ఇక కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి రేసులో ఆరుగురు సీనియర్ నాయకులు పోటీలో ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా డిప్యూటీ సీఎంలను నియమించే అవకాశం ఉంది.

ఒక్కరికంటే ఎక్కువ మందికి డిప్యూటీ సీఎం ఇచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా నుంచి బీసీ నేతగా పొన్నం ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి రేసులో కొనసాగుతున్నారు.

### జిల్లాల వారీగా ఉపముఖ్యమంత్రి బరిలో..

ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, కరీంనగర్ నుంచి పొన్నం ప్రభాకర్, నల్గొండ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బాలూ నాయక్, వరంగల్ నుంచి సీతక్క మెదక్ నుంచి దామోదర రాజనర్సింహా బరిలో ఉన్నారు.

### విద్యార్థి దశ నుంచే రాజకీయాలు..

పొన్నం ప్రభాకర్, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్'లో 2005 నుంచి 2009 వరకు మార్కెట్ కమిటీ ఛైర్మన్'గా పనిచేశారు.

### తెలంగాణ కావాలని పార్లమెంటులో కొట్లాడిన ధీరుడు..

అనంతరం 2009 నుంచి 2014 వరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇదే సమయంలో పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో పేప్పర్ స్ప్రేకు గురయ్యారు.

### కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై 10 ఏళ్ల పోరాటం..

2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడారు. బీఆర్ఎస్ ప్రెసిడెంట్, తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిరంకుశ విధానాల పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినట్టు ఆ పార్టీ శ్రేణులు అంటున్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తెలంగాణ ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో ప్రెస్ మీట్ పెట్టారు. ఈ మేరకు ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు.

### ఎన్నికల సమయంలో ఐటీ రైడ్స్..

గత 45 రోజుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ హుస్నాబాద్ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మున్సిపాలిటీలోని అనేక వార్డుల్లో ప్రచార పర్వం నిర్వహించారు. దీంతో పార్టీకి పునర్వైభవం వచ్చింది. పల్లె పట్టణం అన్న తేడా లేకుండా ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన, పొన్నం అభ్యర్థిత్వానికి విశేష మద్దతు లభించింది. ఈ క్రమంలోనే ఓర్వలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమపై ఐటీ సోదాలు చేశాయని, పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసేందుకు అధికార దుర్వినియోగం చేశారని పొన్నం మండిపడ్డారు.

### హరీశ్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు..

సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని అప్పటి మంత్రి హరీశ్ రావు చెప్పడం పట్ల పొన్నం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎద్దేవా చేశారు. దీన్ని బట్టే బీఆర్ఎస్ అభ్యర్థి వొడిదెల సతీష్ అసమర్ధ నేత అని అన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే



నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం జోడు ఎడ్లుగా ప్రగతి వైపు నిలుపుతామన్నారు.

### 10 ఏళ్ల నిర్లక్ష్యం..

పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఈ ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తాం. నాకు టిక్కెట్ ఇచ్చిన అధిష్టానానికి, నన్ను గెలిపించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ చేతులు జోడించి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా గెలుపు హుస్నాబాద్ ప్రజలది. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలనుకునే ప్రగతిశీల భావాలుగల హుస్నాబాద్ ప్రాంత ప్రజలది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.

## తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఎనుముల రేవంత్ రెడ్డికి నా అభినందనలు

**- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నేరవేర్చడం ఒక్క ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యం అన్నారు.సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఇచ్చిన జన్మదిన కానుక అన్నారు. తెలంగాణలో పార్టీ అధికారంలో రావడానికి సర్వ శక్తులు ఒడ్డినరాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు తదితర నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సేవలో మేము సైతం,ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి

- ప్రజలు మెచ్చిన ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీ కి శ్రీ రామ రక్ష
- తెలంగాణనని అయోధ్య రాజ్యాంగ మార్చేది కేవలం కాంగ్రెస్ వరుణ్ రెడ్డి
- గత ప్రభుత్వంలో కేసులతో బెదిరింపులు, కానీ ప్రజా కోర్టులో సెవకున్ని
- ప్రజా క్షేత్రంలో సమిదినౌతా, పార్టీలో రాముని ఆయుధమౌతా



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం సహకారమైన తర్వాత నీళ్లు నిధులు నియామకాలు అందరికీ అందుతాయని ఆశించినప్పటికీ కేవలం కేసిఆర్ ఆయన కుటుంబానికి మాత్రమే దక్కాయని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.ఉద్యోగాల విషయంలో యువతను మోసం చేసి,వారి ప్రాణాలకు వెలకట్టిన ఘనత ఆయనకే దక్కిందని మేడ్చల్ జిల్లా ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ రెడ్డి ఆరోపించారు.కూర్చిపై కర్చీఫ్ వేసి దళితులను మోసం చేసిన ఘనుడు తాజా మాజీ సిఎం కేసిఆర్ కే దక్కిందని వరుణ్ ఉద్రేకంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.సాధారణ ఎన్నికల్లో వెలబడ్డ ఫలితాలు కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో,ప్రజలకు అన్యాయం జరిగిందో ఓటు హక్కు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారని, ప్రజల తీర్పు బట్టబయలైందని ఆయన వెల్లడించారు. కూకుట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ఓటమి చెందిన,తమ పోరాటం మాత్రం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనం మధ్య ఉంటామని వివరణ ఇచ్చారు.స్థానిక కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన తన పైన జంట నగరాలలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వేధించారని ఆరోపించారు.కేసులు పెట్టి తమను వేధించిన,వెను తిరగకుండా, కేసిఆర్,అధికార పార్టీని నిలదీశామని గుర్తు చేశారు.తాజాగా ప్రజలు ఇచ్చిన తీర్పునుస్వాగతిస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు 6 గ్యారంటీలు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు,రైతుకు,మహిళలకు, ఎస్సీ ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆర్థికంగా ఎదిగేందుకు అండగా నిలుస్తామని వివరించారు.కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని,డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు కృషి కావేటి మల్లికార్జున యాదవ్ చేస్తామని వివరించారు.అలాగే
డివిజన్ లో పలు అంశాలపై పోరాటం నిరంతరం ప్రక్రియ అని,ఆ విషయంలో లోపాయికారీ వేషాలు మా వద్ద ఉండవని స్పష్టం చేశారు.అవసరమైతే ఎంత దూరమైనా వెళ్తామని మరోసారి సమావేశంలో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అరుణ్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్,కావేటి మల్లికార్జున్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్, రాయిని ఆనంద్ కాంగ్రెస్ సీనియర్ లీడర్, షాహిన్నా మైనార్టీ లీడర్, అరవింద్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ డివిజన్ ప్రెసిడెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సునీత లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కొల్చారం బిఆర్ఎస్ శ్రేణులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలంలోని మంగళవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన కొల్చారం గ్రామ సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యం ప్రవీణ్ ఎంపీటీసీ కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ బిజెపి నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసిన చివరికి ధర్మం వైపే ప్రజలు మొగ్గు చూపాలని వారు అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి గడప గడపకు ప్రతి ఇంటికి ఏదో రూపంలో సంక్షేమ పథకాలను చేర వేసిన ఘనత కెసిఆర్ దేనని వారు అన్నారు నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ముత్యం ప్రవీణ్ , ఎంపీటీసీ కృష్ణ, సొసైటీ చైర్మన్ మనోహర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588